ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -281 | పేజీలు - 8 వెల - 03/- | సోమవారం 26 జనవరి 2026

# విరిసిన పద్మాలు

## ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్ 113 పద్మ శ్రీ అవార్డులు

- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ





**న్యూఢిల్లీ జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఈ ఏడాది సినీ రంగానికి చెందిన ఇద్దరు దిగ్గజ నటులకు అరుదైన గౌరవం దక్కింది. దివంగత బాలీవుడ్ నటుడు ధర్మేంద్రకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ (మరణానంతరం) లభించగా, మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి పద్మ భూషణ్‌కు ఎంపికయ్యారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను గౌరవిస్తూ కేంద్రం ఈ జాబితాను విడుదల చేసింది.పద్మ విభూషణ్ పురస్కారానికి మొత్తం ఐదుగురిని ఎంపిక చేయగా, వారిలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్‌కు కూడా మరణానంతరం ఈ గౌరవాన్ని ప్రకటించారు. ఇక పద్మ భూషణ్ పురస్కార గ్రహీతల్లో ప్రఖ్యాత గాయని అల్కా యాగ్నిక్, తెలుగు వారికి సుపరిచితులైన క్యాన్సర్ వైద్య నిపుణులు, ఎన్నారై డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, భారత టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్ వంటి ప్రముఖులు ఉన్నారు. ఝార్ఖండ్ మాజీ సీఎం శిబు సోరెన్‌కు మరణానంతరం పద్మ భూషణ్ ప్రకటించారు.

ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ పురస్కారాలు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం,మిగతా 2లో...

# రాజ్యాంగమే మనకు మార్గదర్శి

## గణతంత్ర దినోత్సవ పూర్వ సంధ్యలో జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి



- న్యాయం, సోదరభావమే గణతంత్రానికి పునాదులని స్పష్టం చేసిన ద్రౌపది ముర్ము
- దేశాభివృద్ధిలో మహిళలు, రైతులు, శాస్త్రవేత్తల పాత్రను కొనియాడిన రాష్ట్రపతి
- అంబేద్కర్ సందేశాన్ని, సాయుధ దళాల శౌర్యాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే ప్రభుత్వానికి మార్గదర్శకమని ఉద్ఘాటన

**న్యూఢిల్లీ జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :** గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. న్యాయం, సోదరభావం అనే రెండు కీలకమైన అంశాలను మన రాజ్యాంగం నిర్వచించిందని, అవే గణతంత్రానికి పునాదులని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనికత, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు.దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలు కీలక మైలురాళ్లను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు.
మిగతా 2లో...



# జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకం

- మన్ కీ బాత్ లో అనంతపురం ప్రజల జల సంరక్షణ కృషిని ప్రశంసించిన మోదీ
- 10కి పైగా జలాశయాల పునరుద్ధరణ, 7 వేల మొక్కలు నాటారని అభినందన
- దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కితాబు

**న్యూఢిల్లీ జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తీవ్ర నీటి ఎద్దడిని మిగతా 2లో...

# కార్మికులను పట్టించుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్

- 'మెఘా'ను రక్షించేలా బీఆర్ఎస్ వ్యవహారం
- ఫోన్ ట్యాపింగ్ విచారణ ఒక జోక్ : కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ **జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)** సింగరేణి కాంట్రాక్ట్‌ల విషయంలో మెఘా కృష్ణారెడ్డిని రక్షించేలా బీఆర్ఎస్ వ్యవహారం ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సమస్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పట్టించుకోవడం లేదనిమిగతా 2లో...

# బాధ్యతాయుత ఓటింగ్‌తోనే ప్రజాస్వామ్యం బలపడుతుంది

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..

- -తెలంగాణలో ఓటర్లు 3.39 కోట్లకు చేరారు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి




# నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు మృతి

- ఫర్నీచర్ యజమాని అరెస్ట్
- మృతుల కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి పొంగులేటి
- రెస్క్యూ ఆపరేషన్‌లో జాప్యానికి కెమికల్స్, అక్రమ నిర్మాణాలే కారణం : డీజీ విక్రమ్ సింగ్ మాన్








# హెచ్ 1 బి వీసాదారులకు షాక్..

## 2027కు చేరిన ఇంటర్వ్యూ తేదీలు!

- భారత్‌లో వీసా స్టాంపింగ్ కోసం వచ్చి చిక్కుకుపోయిన నిపుణులు
- సోషల్ మీడియా పరిశీలన నిబంధనతో ప్రక్రియలో తీవ్ర జాప్యం
- ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదంలో వేలాది మంది భారతీయ టెక్కీలు

# త్యాగంతోనే ధర్మపరిరక్షణ



- గురుతేజ్ బహదూర్ సింగ్ త్యాగం స్ఫూర్తిదాయకం..
- 350వ షహీదీ సమాగమంలో పవన్ కల్యాణ్ ప్రార్థనలు

నాందేడ్ **జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :** తల్వార్‌తోనే కాదు త్యాగంతోనూ ధర్మ పరిరక్షణ సాధ్యమని చాటిన మహనీయుడు గురుతేజ్ బహదూర్ సింగ్ అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. తనది కాని ధర్మం కోసం శిరస్సును త్యాగం చేసిన మహనీయుడని, ఆయన త్యాగం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని నాందేడ్‌లోమిగతా 2లో...

# నిధులు రాబట్టాలి!



- మీకు అప్పగించిన శాఖలతో సంప్రదింపులు జరపాలి
- టీడీపీ ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం
- అమరావతి చట్టబద్ధతఈ పార్లమెంటు సమావేశాల్లోనే
- మంత్రి, అధికారులతో టచ్‌లో ఉండండి
- తెలంగాణ ప్రాజెక్టులకు మనం అభ్యంతరం చెప్పలేదు
- నల్లమలసాగర్‌పై ఆ రాష్ట్ర వాదన కరెక్టు కాదు
- పార్లమెంటులో స్పష్టంగా తెలియజేయండి
- కలెక్టర్ల సదస్సుకూ వర్చువల్‌గా హాజరు కావాలి
- టీడీపీపీ భేటీలో ఎంపీలకు చంద్రబాబు ఆదేశం

అమరావతి,**జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ పార్లమెంటు సమావేశాల్లోనే మోదీ ప్రభుత్వం బిల్లు పెట్టనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులతో టచ్‌లో ఉండాలని టీడీపీ ఎంపీలకు సూచించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సినమిగతా 2లో...

## రాజ్యాంగమే మనకు మార్గదర్శి

(మొదటి పేజీ తరువాయి)
దేశ భద్రతకు కాపలా కాస్తున్న సాయుధ బలగాల శౌర్య పరాక్రమాలను కొనియాడుతూ, 'ఆపరేషన్ సిందూర్'ను ఆమె గుర్తుచేశారు. దేశ పురోభివృద్ధికి దోహదపడుతున్న రైతులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనిక, పోలీసు సిబ్బంది, వ్యాపారవేత్తలు, యువత సేవలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఎన్నికలలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లకు నివాళులర్పించిన కార్యక్రమాలను కూడా ఆమె ప్రస్తావించారు.భారత ప్రజాస్వామ్య క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈ వార్షిక ప్రసంగం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరులకు చేరింది. ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్‌తో పాటు అన్ని దూరదర్శన్ ఛానెళ్లలో ప్రసారం చేశారు. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం, దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లు వివిధ ప్రాంతీయ భాషలలో ఈ సందేశాన్ని ప్రసారం చేశాయి. దీనివల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషలో రాష్ట్రపతి సందేశాన్ని వినే అవకాశం కలిగింది.గణతంత్ర భారతదేశం ఆవిర్భవించిన తొలి నాళ్ల నుంచి రాష్ట్రపతి ప్రసంగం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది దేశ ప్రగతి, విజయాలు, సవాళ్లను సమీక్షించుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజునే మన దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగం, జనవరి 26 వేడుకలకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందిస్తూ, ఐక్యత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది.

## జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)
ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.
2026 సంవత్సరంలో తొలిసారిగా జరిగిన 130వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చాలా కాలంగా వర్షాభావ పరిస్థితులతో, నీటి కొరతతో అల్లాడుతోందని గుర్తుచేశారు. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి స్థానిక ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, స్వయంగా 'చేతను' అనే కార్యక్రమం ద్వారా జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు 10కి పైగా చెరువులు, కుంటలను పునరుద్ధరించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 7 వేలకు పైగా మొక్కలను నాటారని మోదీ వివరించారు. కరవు సీమలో పచ్చదనం నింపేందుకు, భూగర్భ జలాలను పెంచేందుకు వారు చేస్తున్న ఈ సామూహిక కృషి దేశానికే ఆదర్శమని ప్రశంసించారు.

## హెచ్ 1 బి వీసాదారులకు షాక్..
### 2027కు చేరిన ఇంటర్వ్యూ తేదీలు!

**న్యూఢిల్లీ జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :**
అమెరికాలో పనిచేస్తున్న భారతీయ హెచ్ 1 బి వీసాదారులకు ఊహించని షాక్ తగిలింది. వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు వచ్చిన వేలాది మంది నిపుణులు ఇక్కడే చిక్కుకుపోయారు. వారి వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్లు ఏకంగా 2027 సంవత్సరానికి వాయిదా పడటంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా కొద్ది రోజుల్లో ముగిసే ఈ ప్రక్రియ, ఇప్పుడు ఏడాదికి పైగా ఆలస్యం కావడంతో వారి ఉద్యోగాలు, కుటుంబ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.
2025 డిసెంబర్ మధ్య నుంచి యూఎస్ కాన్సులేట్లు కొత్త భద్రతా నిబంధనలను అమలు చేయడమే ఈ జాప్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు నిర్ణయించారు. దీనివల్ల ఒక్కో దరఖాస్తుకు అదనంగా 20-30 నిమిషాల సమయం పడుతుండటంతో, రోజువారీగా నిర్వహించే ఇంటర్వ్యూల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 2026 జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సిన వారికి కూడా తాజాగా 2027 ఏప్రిల్, మే నెలలకు తేదీలను మారుస్తున్నట్లు ఈ-మెయిల్స్ వస్తున్నాయి. దీంతో వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు వచ్చిన ఉద్యోగులు అమెరికాలోని తమ కుటుంబాలకు, పిల్లలకు దూరమయ్యారు. అక్కడ ఇళ్ల అద్దెలు, ఇతర బిల్లులు చెల్లిస్తూనే ఇక్కడ చిక్కుకుపోవడంతో తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ సంక్షోభం దృష్ట్యా, అమెరికాలో ఉన్న హెచ్ 1 బి ఉద్యోగులు అత్యవసరం అయితే తప్ప వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు ప్రయాణించవద్దని ఇమ్మిగ్రేషన్ న్యాయవాదులు సూచిస్తున్నారు. ప్రస్తుతానికి 2027 వరకు కొత్తగా సాధారణ ఇంటర్వ్యూ స్లాట్లు అందుబాటులో లేకపోవడంతో, వేలాది మంది భారతీయ నిపుణుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

## కార్మికులను పట్టించుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)
ఆగ్రహం వ్యక్త చేశారు. మెఘా కృష్ణారెడ్డికి రూ.25 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నదని ఆమె ఆరోపించారు. ఆ కాంట్రాక్ట్‌ల విషయంలో సృజన్ రెడ్డి చిన్న చేప మాత్రమేనని ఆమె తెలిపారు. మెఘాను రక్షించేందుకే బీఆర్ఎస్ విషయాన్ని సృజన్ రెడ్డి చుట్టూ తిప్పుతోందని ఆరోపించారు. సింగరేణి విషయంలో తప్పులు చేయనట్టే బీఆర్ఎస్ మాట్లాడుతుందని ఆమె ఎద్దేవా చేశారు. సృజన్ రెడ్డికి బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్ట్‌లు ఇవ్వలేదా? అని ఆమె ప్రశ్నించారు. కేటీఆర్‌కు వ్యతిరేకంగా ప్రసార మాధ్యమాల్లో కథనం వస్తే ఒక విధంగా, దళిత మహిళపై వస్తే మరో విధంగా స్పందిస్తున్నారని బీఆర్ఎస్‌ను తప్పుపట్టారు. తాను కాంగ్రెస్ లో చేరబోతున్నట్టు తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా అప్రతిష్టపాలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తెలంగాణ జాగృతిలోకి వస్తే నేషనల్ కన్వీనర్ పోస్ట్ ఇస్తామన్నారు. శాటిలైట్ ఛానెల్ ప్రతినిధులను కాంగ్రెస్ సర్కార్ అరెస్టు చేసిందనీ, అయితే అరెస్ట్ చేసిన తీరును కవిత ఖండించారు. జర్నలిస్టులకు నోటీసులిచ్చి వివరణ అడగాల్సిందని ఆమె అభిప్రాయపడ్డారు. కేటీఆర్‌పై కథనాలు వేస్తే ఒక చానెల్‌పై దాడి చేసిన బీఆర్ఎస్, దళిత మహిళపై కథనాలొస్తే ఆమెకు మాత్రం అండగా నిలబడలేదని కవిత తప్పుపట్టారు. ఎన్నిసార్లు తాము కార్మికుల సమస్యలు లేవనెత్తిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బదులివ్వలేదనీ, వంద అన్యాయాలు జరిగినా బీఆర్ఎస్ మాట్లాడలేదని ఆమె గుర్తుచేశారు. తిమింగలం లాంటి కాంట్రాక్టర్‌కు అన్యాయం జరిగితే ముందుకొచ్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 36, 16, 7, 8 శాతం ఎక్సెస్‌కు టెండర్లు ఇచ్చారని కవిత తెలిపారు. గతంలో సైట్ విజిట్ అనే నిబంధన కన్వెయర్ బెల్ట్‌లో ఉంటే, దాన్ని ప్రస్తుతం ఒబీకి విధించారని వివరించారు.మాజీ మంత్రి హరీశ్ రావు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయను అనడం దళిత సమాజాన్ని అవమానించేలా ఉందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణికి ఎండీవో సిస్టమ్‌తో నష్టమని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో రూ.25 వేల కోట్ల అప్పు పెడితే, ప్రస్తుతం రూ.50 వేల కోట్లు అయిందని తెలిపారు. పవర్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు ఇవ్వడం లేదనీ, జీతాల కోసం అప్పులు తెచ్చే పరిస్థితికి దిగజార్చారని విమర్శించారు. ఎండీవో విధానాన్ని రద్దు చేయాలనీ, నైనీ బ్లాక్ ఉన్న ఒడిశాకు వెళ్లి ఓపెన్ కాస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఏపీలో, తెలంగాణలో ఉన్న కొత్త బ్లాక్‌లను సింగరేణికే ఇవ్వాలని ఆమె కోరారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలంగాణ జాగృతియే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ విచారణతో బాధితులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదన్నారు.

## త్యాగంతోనే ధర్మపరిరక్షణ

(మొదటి పేజీ తరువాయి)
గురుతేజ్ బహదూర్ సింగ్ 350వ షహీదీ సమాగమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో కలిసి సచ్‌ఖండ్ గురుద్వారాను సందర్శించారు. సిక్కుల 10వ మత గురువు గురుగోవింద్ సింగ్ సమాధి మందిరాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చాదర్‌ను సమర్పించి నమస్కరించారు. గురుద్వారా ఎదుట నిషాన్ సాహిబ్ వద్ద ఏర్పాటు చేసిన ధ్వజానికి మొక్కారు. వీరికి గురుద్వారా చైర్మన్ డాక్టర్ విజయ్ సత్బార్ సింగ్ ఆధ్వర్యంలో సాదరంగా స్వాగతం పలికారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రాన్ని వేసి వీరిని ఆశీర్వదించారు. గురుద్వారా జ్ఞాపికను, సిక్కులు ధరించే పవిత్ర ఆయుధం కిర్పాన్‌ను బహూకరించారు. దర్శనం అనంతరం ఫడణవీస్‌తో కలిసి గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ షహీదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు నాందేడ్‌లో పవన్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం స్వాగతం పలికింది. ఆ రాష్ట్ర మాజీ సీఎం, రాజ్యసభ సభ్యుడు అశోక్ చవాన్, ఎమ్మెల్యే రాజార్ కర్, కలెక్టర్ రాహుల్ ఖరడ్లే ఘన స్వాగతం పలికారు.

# నిధులు రాబట్టాలి!

(మొదటి పేజీ తరువాయి)
అంశాలు, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులపై సీఎం వారికి దిశానిర్దేశం చేశారు. 'రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం. మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చో ఆలోచించి నిధులు రాబట్టాలి. మీ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలి. కేంద్రంలోని వివిధ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపీలకు కొన్ని శాఖలను అప్పజెప్పాం. ఆయా శాఖలకు సంబంధించి ఏపీలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి. మంత్రులు, కార్యదర్శులతో మాట్లాడాలి. రాష్ట్ర అంశాలపై అవగాహనకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపీలు వర్చువల్‌గా పాల్గొనాలి' అని స్పష్టం చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర-రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్ ఈ మూడింటినీ బడ్జెట్ సమావేశాల్లో ప్రాధాన్యాంశాలుగా తీసుకోవాలన్నారు.

**వివాదాలు వద్దు.. నీళ్లు కావాలి..**
కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న క్రమంలో ఏపీ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీలతో సీఎం అన్నారు. 'పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాలు ఇచ్చాం. దీని నిర్మాణంతోపాటు ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలి. రూ.12 వేల కోట్లు ఇంకా కేంద్రం నుంచి రావాలి. 2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల్లోపు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయగలిగితే బావుంటుంది. అలాగే రాష్ట్రంలో నిర్మించతలపెట్టిన నీటి ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదు. అదే సమయంలో నల్లమలసాగర్ వంటి అంశాలు పార్లమెంటులో ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే మన వాదనలను గట్టిగా వినిపించాలి. తెలంగాణ కాళేశ్వరం నిర్మించి, మంజీరాకు నీళ్లను తరలించినా ఏపీ అభ్యంతరం చెప్పలేదని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలి. అదే సందర్భంలో నల్లమలసాగర్ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం కరెక్టు కాదని వివరించాలి. ఇక అమరావతి నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. రెండో దశ కూడా ప్రారంభం కానుంది' అని వెల్లడించారు. పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని సీఎం ఎంపీలకు వివరించారు. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లైన్ల రైల్వే ట్రాక్ వేసేలా చూడాలన్నారు. ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను రైల్వే శాఖ పెద్దఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉందని, పార్లమెంటు నియోజకవర్గాల్లో అలాంటివి ఏమైనా ఉంటే గుర్తించి, నిధులు తెచ్చుకోవాలని సూచించారు.
వైద్య రంగంలో ప్రస్తుతం ఏపీ రెండో స్థానంలో ఉందని, పీపీపీ పద్ధతుల్లో ఆస్పత్రుల నిర్మాణానికి వీజీఎఫ్ కూడా ఇచ్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు. దీనిని ప్రతి ఎంపీ దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. సభలో గానీ, క్షేత్రస్థాయిలో గానీ కూటమి లక్ష్యాలకు విఘాతం కలిగించేలా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించొద్దని ఆదేశించారు. ఈసారి టీడీపీపీ భేటీకి జనసేన, బీజేపీ ఎంపీలను కూడా పిలుద్దామని.. దీనివల్ల మనవాణికి బలం చేకూరుతుందని తెలిపారు. విభజన సమస్యలు, జాతీయ రహదారుల విస్తరణ, సాగరమాల ప్రాజెక్టుల్లో చేపడుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలన్నారు. 'కేంద్రం నుంచి ఏమేరకు నిధులు రాబట్టవచ్చో చూడాలి. రాష్ట్ర స్థాయి అంశాలే కాకుండా జాతీయ స్థాయిలో ఎన్డీయే చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలి. ప్రతిపక్షాలు



బీజేపీపై విమర్శలు చేస్తున్న సమయంలో ధీటుగా సమాధానం చెప్పేందుకు చొరవ చూపాలి' అని సూచించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, మిగిలిన ఎంపీలు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి లోకేశ్ సమావేశంలో పాల్గొన్నారు. మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు హరీశ్, లక్ష్మీనారాయణ హాజరుకాలేదు.

**జీతాలు లేకున్నా మా జీవితాలు మీ చేతుల్లోనే!**
ఎంపీలు విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని.. పార్లమెంటులో మాట్లాడే సమయంలో తగిన సమాచారంతో మాట్లాడితే వ్యక్తిగతంగా ఎంపీలకు, వారితోపాటు పార్టీకి గౌరవంగా ఉంటుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అరకొర పరిజ్ఞానంతో మాట్లాడితే అభాసుపాలవుతామని.. ఇప్పటికీ కొందరు సబ్జెక్ట్‌పరంగా వీక్‌గా ఉన్నారని అలాంటి వారి జీతాలు కట్ చేస్తామన్నారు. ఆ వెంటనే.. అయినా మీ జీతాలు కట్ చేయలేం కదా అని చెప్పారు. కొందరు ఎంపీలు స్పందిస్తూ.. మా జీతాలు మీ చేతుల్లో లేకపోతేం ఏం సార్.. మా జీవితాలు.. మా సీట్లు మీ చేతుల్లోనే ఉన్నాయని అనగా.. సరిగా పనిచేయని వారి విషయంలో అది ఎలాగూ జరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు.

# విరిసిన పద్మాలు

(మొదటి పేజీ తరువాయి)
విద్య వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతల్లో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్నారైలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం చేస్తారు.



నోరి దత్తాత్రేయుడు (పద్మభూషణ్) | మురళీమోహన్ (పద్మశ్రీ) | రాజేంద్రప్రసాద్ (పద్మశ్రీ) | డా.గడ్డమునుగు చంద్రమౌళి (పద్మశ్రీ) | డా.గూడూరు వెంకటరావు (పద్మశ్రీ)

**పద్మ పురస్కారాల గ్రహీతల జాబితా:**

**పద్మ విభూషణ్**
1. ధర్మేంద్ర సింగ్ డియోల్ (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
2. కె.టి. థామస్ - పబ్లిక్ అఫైర్స్ - కేరళ
3. ఎన్. రాజం - కళలు - ఉత్తర ప్రదేశ్
4. పి. నారాయణన్ - సాహిత్యం, విద్య - కేరళ
5. వి.ఎస్. అచ్యుతానందన్ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - కేరళ

**పద్మ భూషణ్**
1. అల్కా యాగ్నిక్ - కళలు - మహారాష్ట్ర
2. భగత్ సింగ్ కోష్యారీ - పబ్లిక్ అఫైర్స్ - ఉత్తరాఖండ్
3. కల్లిపట్టి రామసామి పళనిస్వామి - వైద్యం - తమిళనాడు
4. మమ్ముట్టి - కళలు - కేరళ
5. నోరి దత్తాత్రేయుడు - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
6. పీయూష్ పాండే (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
7. ఎస్.కె.ఎం. మేలానందన్ - సామాజిక సేవ - తమిళనాడు
8. శతావధాని ఆర్. గణేష్ - కళలు - కర్ణాటక
9. శిబు సోరెన్ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - ఝార్ఖండ్
10. ఉదయ్ కొటక్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
11. వి.కె. మల్హోత్రా (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - ఢిల్లీ
12. వెల్లపల్లి నటేశన్ - పబ్లిక్ అఫైర్స్ - కేరళ
13. విజయ్ అమృత్‌రాజ్ - క్రీడలు - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

## శుభాన్షు శుక్లాకు అశోక్ చక్ర



గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం అత్యంత విశిష్ట అశోక్ చక్ర పురస్కారాన్ని వ్యోమగామి శుభాంశు శుక్లాకు గ్రూప్ క్యాప్టెన్ శుభాంశు తమ అత్యంత అసాధారణ అంతరిక్ష ప్రయాణంతో విశ్వ ఖ్యాతి గాంచారు. ఆయనతో దేశ యువత మరింత స్ఫూర్తి పొందుతుందని , ఓ వైపు వాయుసేనలో కీలక పాత్రతో పాటు అంతరిక్ష రంగంలోనూ విజయంతో ఆయన సాధించిన ద్వంద్వ విజయాలకు గుర్తింపుగా పురస్కారం ప్రకటించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా శుక్లా నిలిచారు. యాక్సియామ్ 4 స్పేస్‌మిషన్‌లో భాగంగా ఆయన ఇతర వ్యోమగాములతో కలిసి అత్యంత క్లిష్టమైన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి ప్రవేశించారు. పైగా ఐఎస్ఎస్‌లోనికి ప్రవేశించిన తొలి భారతీయుడిగా చరిత్ర రాశారు.

## నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు మృతి

హైదరాబాద్ **జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :**నాంపల్లి స్టేషన్ రోడ్డులోని 'బచ్చాస్ ఫర్నిచర్' షోరూంలో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో నిల్వ ఉంచిన రసాయనాలు, ఫర్నిచర్ కారణంగా చెలరేగిన మంటల్లో చిక్కుకుని ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 30 గంటల పాటు కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్ అనంతరం ఆదివారం ఉదయం మృతదేహాలను వెలికితీశారు. నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని 'బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్' అనే బహుళ అంతస్తుల భవనంలో శనివారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో ఫర్నిచర్ షోరూం సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో సెల్లార్‌లో వాచ్‌మెన్ పిల్లలు ఆడుకుంటుండగా, వారిని రక్షించేందుకు వెళ్లిన మరికొందరు లోపలే చిక్కుకుపోయారు.
దట్టమైన పొగ, మంటల తీవ్రత అధికంగా ఉండటంతో అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా, పోలీసులు సుమారు 200 మంది శ్రమించినా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. ఆదివారం ఉదయం జేసీబీ సాయంతో సెల్లార్‌కు రంధ్రం చేసి మృతదేహాలను బయటకు తీశారు. మృతులు పొగ పీల్చడం వల్లే ప్రాణాలు కోల్పోయినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. కాగా ఈ ఘటనకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రధాన కారణమని అనుమానిస్తున్నారు. కాగా, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ.. ప్రమాద సమాచారం అందిన రెండు నిమిషాల్లోనే ఫైర్ ఇంజన్లు చేరుకున్నా, రెస్క్యూ ఆలస్యం కావడానికి భవన యజమాని నిర్లక్ష్యమే కారణమని తేల్చిచెప్పారు.
పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్‌ను గోదాముగా మార్చారు. అందులో ఫర్నిచర్ మెటీరియల్, రెగ్జిన్, కెమికల్స్ నిల్వ చేయడం వల్లే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. మెట్ల మార్గంలోనూ సామగ్రిని నిల్వ చేయడంతో మంటలు అంటుకుని ఆ దారి మూసుకుపోయింది. మరోవైపు ర్యాంప్ మార్గం కూడా బ్లాక్ కావడంతో లోపల ఉన్నవారు బయటకు రాలేకపోయారు. భవన నిర్మాణ సమయంలో ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతులు తీసుకోలేదని, సెల్లార్‌లో అక్రమంగా రేకుల షెడ్ నిర్మించారని డీజీ విక్రమ్ సింగ్ మాన్ తెలిపారు.ప్రమాదానికి కారణమైన ఫర్నిచర్ షాపు యజమాని సతీష్ బచ్చాస్‌ను అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు పిల్లల తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ 110 సెక్షన్ సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నారు. భవన దృఢత్వాన్ని పరిశీలించేందుకు జేఎన్టీయూ నిపుణుల బృందం రంగంలోకి దిగింది.
ఈ ఘటనపై మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పందిస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ. 5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. భవిష్యత్తులో సెల్లార్లను గోదాములుగా మారిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
అబిడ్స్ పరిధిలో జరిగిన ఫర్నిచర్ షాపు అగ్నిప్రమాద ఘటనపై ఏసీపీ ప్రవీణ్ కుమార్ కీలక వివరాలను వెల్లడించారు. మృతుల తండ్రి యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు బాధ్యుడిగా ఫర్నిచర్ షాపు యజమాని సతీష్ బచానును అరెస్ట్ చేసినట్టు తెలిపారు. నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్) 110 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్టు చెప్పారు. ప్రమాదానికి గల కారణాలపై ప్రాథమిక విచారణ జరపగా, షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగినట్టు గుర్తించామన్నారు.

## బాధ్యతాయుత ఓటింగ్‌తోనే ప్రజాస్వామ్యం బలపడుతుంది
### రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..

**రవీంద్రభారతి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :**
బాధ్యత, అవగాహనతో ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలు బలంగా నిలుస్తాయని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది థీమ్ "నా భారత్- నా ఓటు" పౌరులే భారత ప్రజాస్వామ్యానికి కేంద్రబిందువని స్పష్టంగా తెలియచేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం భారత ఎన్నికల సంఘానికి కల్పించిన స్వతంత్రత, నిష్పక్షపాతమైన స్వేచ్ఛాయుత, న్యాయసమ్మతం ఎన్నికలకు పునాది అన్నారు. అంబేద్కర్, మహాత్మాగాంధీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం నిలవదని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, అర్హులైన ఓటర్లకు హోం ఓటింగ్, ఆధునిక సాంకేతిక వినియోగం ద్వారా ఎన్నికలు మరింత సమగ్రంగా మారాయని ప్రశంసించారు. జూబ్లీహిల్స్ (61) అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను డ్రోన్ నిఘా, పోలీసు సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించిన తీరును ఆయన అభినందించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం 3.39 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందుకోసం 35,895 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లలో 1.68 కోట్ల మంది పురుషులు, 1.70 కోట్ల మంది మహిళలు, 2890 మంది ట్రాన్స్‌జెండర్‌లు ఉన్నారని చెప్పారు. గత జాతీయ ఓటర్ల దినోత్సవం నుంచి ఇప్పటివరకు సుమారు 3.93 లక్షల మంది కొత్త ఓటర్ల జాబితాలో చేరినట్లు ఆయన వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ లక్ష్యం నిజమైన ఓటర్ల తొలగింపు కాదని, రెండు చోట్ల ఉన్న ఓటర్లు, అనర్హులను తొలగించడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణికుముదిని, అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసుపు జెండా రెపరెపలాడితేనే

# మనందరికీ భవిష్యత్తు

- విభేధాలు పక్కన పెట్టి 2029లక్ష్యంగా పని చేద్దాం
- జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా నేతల పిలుపు
- కమ్మ భవన్ వేదికగా అట్టహాసంగా నూతన కమిటీ ప్రమాణస్వీకారం
- హాజరైన మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు
- ఏ కష్టం వచ్చినా.. మేముంటాం..అధ్యక్షుడు పూల నాగరాజు







**అనంతపురం ప్రతినిధి, జనవరి 25,( రిపబ్లిక్ న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ రెపరెపలాడుతుంటేనే మనందరికీ భవిష్యత్ ఉంటుందని.. విబేధాలను పక్కన పెట్టి 2029లో కూడా అధికారమే లక్ష్యంగా పని చేద్దామని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు, మంత్రి పయ్యావుల, జిల్లా ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. కమ్మభవన్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరాం, అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాల బొజ్జమ్మ, మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ నాయుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా జెండా వందనం చేసిన అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆ తర్వాత అధ్యక్షుడిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరి, టిడిపి పార్లమెంట్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తామని.. కార్యకర్తలకు నిత్యంగా ఉంటామని వారు చెప్పారు. ముందుగా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ ఒక సామాన్యుడిని ఏ స్థాయికి అయినా తీసుకెళ్లగలిగేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. అందుకు ఉదాహరణ నేనేన్నారు. ఎక్కడో 130కిలోమీటర్ల దూరంలో ఒక మారుమూల గ్రామానికి చెందిన నన్ని ప్రోత్సహించి.. ఆ స్థాయికి చేర్చిందన్నారు. మా ఇంట్లో ఎవరూ రాజకీయాల్లో లేరని.. ఒక సామాన్య కార్యకర్తగా 42ఏళ్ల క్రితం పార్టీలో చేరారనని మొదటి జడ్పీటీసీగా, ఆ తర్వాత జడ్పీ ఛైర్మన్ గా, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ గా ఇప్పుడు జిల్లా అధ్యక్షుని వరకు వచ్చానంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు చలువేనన్నారు. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చారని..వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని ముందుకు తీసుకెళ్తానన్నారు. ఆ రోజు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో ఈ పార్టీ అనునిత్యం ప్రజల కోసం పని చేస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల పరిస్థితిని తెలుసుకుని అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలన్నీ ఏపీకి వస్తున్నాయంటే అది నారా లోకేష్ వల్లనేనన్నారు. ముఖ్యమంత్రి సతీమణి భువనమ్మ కార్యకర్తల సంక్షేమం కోసం అను నిత్యం పరితపిస్తున్నారన్నారు. వారి కుటుంబంలో పిల్లల చదువులు, వైద్యం, ఉద్యోగాల వంటి వాటికి సహకారం అందిస్తున్నారన్నారు. ఇలా కార్యకర్తల సంక్షేమం అనునిత్యం పరితపించే పార్టీలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. మనమంతా పార్టీని కాపాడుకుంటూ.. భావితరాల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం ఉన్నా మేమున్నామని... పార్టీ కార్యాలయం సమస్యల్ని పరిష్కరించే వేదిక అవుతుందన్నారు. వచ్చే అన్ని ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతుగా పని చేస్తానని పూల నాగరాజు స్పష్టం చేశారు.

### జిల్లా ప్రజల రుణం తీర్చుకునేలా పని చేద్దాం.. -పయ్యావుల పిలుపు

అనంతపురం జిల్లా ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో 14అసెంబ్లీ, 2పార్లమెంట్ స్థానాల్లో గెలిపించారని.. వారి రుణం తీర్చుకునే విధంగా పని చేయాల్సిన బాధ్యత మన పై ఉందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జిల్లా పార్టీని ఆ రోజు తొలి అధ్యక్షుడు ఆదినారాయణ దగ్గర నుంచి పూల నాగరాజు వరకు అందర్నీ చూస్తున్నానని.. ఇప్పటి వరకు నాయకులు మారి ఉండొచ్చు కానీ కార్యకర్తలు మాత్రం మారలేదన్నారు. ప్రతి పల్లెలో జెండా కర్ర పట్టుకుని కార్యకర్త నిలబడితేనే మనం ఈ స్థాయికి వచ్చామన్నారు. అధికారంలోకి వచ్చాక కార్యకర్తలు గుర్తుకు రావడం లేదన్నారు. చాలా మంది తమకేదో చేయలేదని బాధపడరని.. తమకు గుర్తింపు, గౌరవం ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అప్పుడప్పుడు కొందరు అలిగి దూరంగా ఉంటారని... అలాంటి వారి దగ్గరకు మనమే వెళ్లాలన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబడ్డారని.. ఆయన రాష్ట్రం కోసం 24గంటల శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం ఆయన్ని మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చిన్న చిన్న వాటి విషయంలో మనం అలిగి దూరంగా పోతే మనమే నష్టపోతామన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇంత బలంగా ఉన్న పార్టీ మరేది లేదన్నారు. ఇప్పటికే 60కి పైగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వైసీపీ నాయకులు ఇప్పటికీ మనపై విషప్రచారాన్ని ఆపలేదన్నారు. రాయలసీమ ప్రాజెక్టును ఆపేశారని గగ్గోలు పెడుతున్నారని.. ఆప్రాజెక్టు వలన జిల్లాకు వచ్చే ప్రయోజనం, నష్టం ఏంటో చెప్పాలన్నారు. హంద్రీనీవా ద్వారా రికార్డ్ స్థాయిలో 40టీఎంసీల నీరు తీసుకొచ్చామని..ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. అనంతపురం జిల్లా పేరును ప్రధాని నోటి వెంట పలికారని.. చంద్రబాబు కూడా సీమ భవిష్యత్ కోసం తపిస్తున్నారన్నారు. కేంద్ర సహకరిస్తే రాయలసీమ భవిష్యత్ ను చంద్రబాబు మారుస్తారన్నారు. ప్రజలు, కార్యకర్తల ఆశలు, ఆకాంక్షల కోసం అహర్నిశలు శ్రమించాలని ఆయన నూతన కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు...



### గ్రూపులు వద్దు.. ఐక్యంగా ముందుకెళ్దాం.. -ఎమ్మెల్యేల పిలుపు

ప్రమాణ స్వీకారోత్సవంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రమాణస్వీకారోత్సవానికి ఇంత మంది హాజరయ్యారంటే మన పార్టీ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఓవైపు రాష్ట్రం కోసం.. ఇంకో వైపు పార్టీ కోసం అనునిత్యం ఆలోచించే నాయకుడు మంత్రి నారా లోకేష్ అన్నారు. కోటి సభ్యత్వాలు జరిగాయంటే..అది నారా లోకేష్ ఘనతేనన్నారు. కేవలం వంద రూపాయలతో 5లక్షల బీమాతో పాటు ఒక కార్యకర్త కుటుంబానికి అండగా పార్టీ నిలబడుతోందన్నారు. పార్టీలో గ్రూపులు ఏమాత్రం మంచిదికాదన్నారు. దీని వలన మనం నష్టపోవడమే కాకుండా అవతలి వారికి అవకాశం ఇచ్చినట్టు ఉంటుందన్నారు. అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు..



### ఎవరికి ఏ కష్టం వచ్చినా.. జవాబుదారీతనంగా ఉండాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నూతన కమిటీ సభ్యులకు సూచించారు. 5కోట్ల ముందికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. దేశం మొత్తం మన వైపు చూసేలా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు. ఒక సామాన్యుడికి అవకాశాలు కల్పించాలంటే అది తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. ఒక బీసీ నాయకుడికి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారని.. నాగరాజు, శ్రీధర్ చౌదరిలు జోడెద్దులు లాగా పని చేయాలన్నారు. 7నియోజకవర్గాల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా.. జవాబుదారీతనంగా ఉండాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్ల మనమే గెలవాలన్నారు. అసలు మిగిలిన పార్టీల వారికి ఓటు అడిగే హక్కు కూడా లేదన్నారు. గ్రూపు రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించవద్దని.. దాని వలన నష్టం తప్ప ఎవరికీ లాభం ఉండదన్నారు.

తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ నేను కోరేది ఒక్కటేనని అది పార్టీ కోసం కష్టపడ్డ వారికి న్యాయం చేయాలన్నారు. అధిష్టానానికి, కార్యకర్తలకు జిల్లా కమిటీ ఒక వంతెన లాంటిదన్నారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడ్డారో, నష్టపోయారో వారిని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు...

## ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు గంగారాం అరెస్ట్

**నంబూరి షాప్ కు నిప్పుపెట్టిన నిందితులకు14 రోజుల రిమాండ్ ...**

**జిల్లా జైలుకు తరలింపు**



**అనంతపురం క్రైమ్,జనవరి 25, ( రిపబ్లిక్ న్యూస్):** నంబూరి వైన్ షాపు కు నిప్పుపెట్టి, బెదిరించి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించిన అర్బన్ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు గంగారాం ను ఆదివారం ఎట్టకేలకు నాలుగవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా అనంతపురం నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్ మాట్లాడుతూ నగరంలో గత రెండు వారాల క్రితం నంబూరి వైన్ షాపు యజమానిని బెదిరించి...షాపును ధ్వంసం చేయడంతో పాటు నిప్పంటించి సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం కలిగించారు. ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన విషయం తెలిసిందే. ఇదే కేసులో... పరారరీలో ఉన్న మరో ముగ్గురు నిందితులను తాజాగా అరెస్ట్ చేసినట్లు నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్ తెలిపారు. ఈ ముగ్గురికి గౌరవ కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తు ఉత్తర్వులు ఇవ్వడంతో జిల్లా జైలుకు తరలించామన్నారు. ప్రస్తుతం అరెస్టయిన నిందితుల వివరాలు:కోనంకి గంగారాం, శ్రీనగర్ కాలనీ, అనంతపురము.కోనంకి గంగారం డ్రైవర్ అయిన వీరేంద్రబాబు.డొక్కా హరి, రుద్రంపేట, అనంతపురం. ఈ ముగ్గుర్ని ఈరోజు గౌరవ జడ్జి గారి ముందు హాజరు పరిచామని... ఈ ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ గౌరవ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ ముగ్గురు నిందితులను జిల్లా జైలుకు తరలించామని సి.ఐ తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- తహశీల్దార్, నరేంద్రకుమార్ రెడ్డి**






**పాణ్యం,ప్రతినిధి, జనవరి,25,(ప్రజారిపబ్లిక్ న్యూస్)**
స్థానిక నియోజకవర్గ పరిధిలోని 18 సంవత్సరములు పైబడిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల సందర్భంగా ఓటర్లు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పాణ్యం మండల అసిస్టంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & తహశీల్దార్ వైనరేంద్రనాథ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం నందు జనవరి 25 "జాతీయ వోటర్ల దినోత్సవం" సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఓటరు భాధ్యతగా ఉంది ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యం అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఓటు వినియోగం ద్వారా అభివృద్ధి సాధ్యం అని 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అందులో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మొదలు పెడుతుందని తెలిపారు. ఓటర్ హెల్పైన్ ద్వారా కూడా ఓటర్ గా నమోదు చేసుకోవచ్చునని మరియు తప్పొప్పులను సరిదిద్దుకొనవచ్చునని తెలిపారు. పాణ్యం మండలం నందు ప్రస్తుతం 43 పోలింగ్ స్టేషన్ ల పరిధిలో 37497 మంది ఓటర్లు నమోదై ఉన్నారని తెలిపారు. అలాగే పాణ్యం నియోజకవర్గంలో 355 పోలింగ్ స్టేషన్ లలో స్త్రీలు 1,72,140, పురుషులు 1,62,687 మరియు ట్రాన్సండర్ లు 72 మంది మొత్తంగా 3,34,899 ఓటర్లు కాలరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో యమ్ పి పి హుస్సైన్ బీ మాట్లాడుతూ ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకుండా చూసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ద్వారా మంచి వ్యక్తులను ఎన్నుకొని తద్వారా అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ జె,శివశంకర్ రెడ్డి గారు మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ గ నమోదు చేయించాలని బి ఎల్ ఓ లకు సూచించారు. అనంతరం పాణ్యం మండలం లోని సీనియర్ ఓటర్లను శాలువలతో ఘనంగా సత్కరించారు మరియు కొత్తగా నమోదైన ఓటర్ లకు ఓటర్ కార్డులు పంపిణీ చేసియున్నారు. పాఠశాలలో విధ్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేయుట జరిగినది. ఎన్నికల విధులలో ఉత్తమ సేవలందించిన బి ఎల్ వో,లకు మరియు సూపర్ వైజర్ లకు బహుమతులను అందించారు. అనంతరం ర్యాలీగా వెళ్ళి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విధ్యాదికారి కోటయ్య ఎలెక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# చీకటి ఒప్పందంతోనే రాయలసీమ లిఫ్ట్‌కు సమాధి

**40 టీఎంసీలు తరలించామంటూ నాటకాలు**

**వైఎస్ఆర్ చొరవతోనే రాయలసీమకు కృష్ణాజలాలు**

**నాలుగు సార్లు సీఎంగా ఉండి హంద్రీనీవాకు బాబు చేసింది శూన్యం**

**40 టీఎంసీలను 5 టీఎంసీలకు కుదించింది చంద్రబాబే**

**ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు దీనికి సమాధానమివ్వాలి**

**హంద్రీనీవా కాలువ వెడల్పు, లైనింగ్ పేరుతో అవినీతి**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత ధ్వజం**



**అనంతపురం ప్రతినిధి, జనవరి 25,( రిపబ్లిక్ న్యూస్ ):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చంద్రబాబు చీకటి ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సమాధి కడుతున్నారని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేయడంతో సీమ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో హంద్రీనీవా ద్వారా 190 రోజుల్లో 40 టీఎంసీలు తరలించామంటూ డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రచార ఆర్భాటం తప్పితే చిత్తశుద్ధితో ఏపనీ చేయరని విమర్శించారు. అపద్ధాలు చెప్పడంలో చంద్రబాబుకు సాటెవరూ లేరని ఎద్దేవా చేశారు. హంద్రీనీవాకు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసి పునాదిరాయి మాత్రమే వేశారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండలో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. మళ్లీ 1999లో 40 టీఎంసీలు కాదని 5 టీఎంసీలకే హంద్రీనీవాకు కుదించి ఆత్మకూరులో శంకుస్థాపన చేశారని తెలిపారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 5 టీఎంసీల జీవోను రద్దు చేసి 40 టీఎంసీలకు చేశారని అన్నారు. ఆ తర్వాత పనులు వేగవంతం అయ్యాయని, దాని ఫలితంగానే 2012 నుంచి రాయలసీమకు కృష్ణాజలాలు వస్తున్నాయన్నారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అనంతపురంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా హంద్రీనీవా సామర్థ్యాన్ని 10 వేలకు పెంచాలని తాము కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో పనులు చేయడానికి నిధులు మంజూరు చేయడంతో పాటు వైసీపీ హయాంలోనే టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. అదేవిధంగా శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీటిని తీసుకునేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని తెలిపారు. కానీ, 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన స్వార్థరాజకీయాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చీకటి ఒప్పందం చేసుకుని సీమ ప్రాజెక్ట్‌కు సమాధి కట్టారన్నారు. స్వయంగా తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని ఉటంకించారు. హంద్రీనీవా ద్వారా 14 ఏళ్ల నుంచి రాయలసీమకు నీళ్లు వస్తున్నాయని.. ఎన్నడూ లేని విధంగా ఈసారే 40 టీఎంసీలు తెచ్చినట్లు చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. 1995 నుంచి 1999 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు తన పాలనలోనే గాలేరు నగరి, హంద్రీనీవా పూర్తి చేసి ఉంటే.. 2004లో ఏర్పడిన బ్రిజేష్ ట్రిబ్యునల్‌తో రాయలసీమ నీటి వాటా వచ్చేదని స్పష్టం చేశారు. చంద్రబాబు చేతగానితనంతోనే రాయలసీమ నీటివాటానే చేజార్చుకున్నామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా హంద్రీనీవా ద్వారానే 201617లో 38 టీఎంసీలు..20182019లో 39 టీఎంసీలు వచ్చాయన్నారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలోనే 201920లో 47.34 టీఎంసీలు.. 202021లో 45.65 టీఎంసీలు హంద్రీనీవా ఎత్తిపోతల ద్వారా తరలించిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ, నేడు 12 పంపుల సామర్థ్యంతో 3850 క్యూసెక్కులు చొప్పున 190 రోజుల్లో 40 టీఎంసీలు తరలించామనడం హాస్యాస్పదమన్నారు. పైగా వంద రోజుల్లో హంద్రీనీవా తొలి, రెండో దశ పనులకు రూ.3 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పుకుంటున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. నిజంగా 3850 క్యూసెక్కులు తరలించి ఉంటే 190 రోజుల్లో సుమారు 63 టీఎంసీలు తరలించి ఉండాలని, మరి ఎందుకు కేవలం 40 టీఎంసీలే వచ్చాయని ప్రశ్నించారు. అందరూ కలిసి సీమ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టు నీటి మట్టం 798 అడుగుల్లోనే తెలంగాణ ప్రభుత్వం విద్యుదుత్పత్తి పేరుతో నీటిని తోడేస్తోందని.. 800 అడుగులకు చేరగానే సాగుకు విడుదల చేసుకుంటున్నా చంద్రబాబు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు. 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో తొలి దశ కాలువ వెడల్పు చేశామని చెప్పి తీరా ఇప్పుడు 2500 క్యూసెక్కులు కూడా తీసుకురావడం లేదన్నారు. దీనికి ఇంజనీరింగ్ అధికారులు సమాధానం చెప్పాలని తెలిపారు. పేరుకు మాత్రమే హంద్రీనీవా వెడల్పు చేశారని, రూ.3 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. విశాఖలో రూ.99 పైసలకు భూములు అమ్ముకునేందుకు.. రాజధాని పేరుతో అమరావతి కోసం కోట్లు అప్పులు చేయడం మినహా రాయలసీమకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. ఓవైపు సీమ హక్కులకు సమాధి కడుతూ 40 టీఎంసీలు తరలించామంటూ క్రెడిట్ చోరీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు కూడా ల్యాండ్ టైట్లింగ్‌పై దుష్ప్రచారం చేసి ఇప్పుడు వైఎస్ జగన్ తెచ్చిన రీసర్వే పనులే చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి విషయంలోనూ చంద్రబాబుకు క్రెడిట్ చోరీ చేయడం అలవాటుగా మారిందన్నారు. రాయలసీమ హక్కుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఒక వజ్రాయుధం

**:-తహసిల్దార్ జి.సుభద్రమ్మ, డిటి-పఠాన్ బాబు**



**పాములపాడు జనవరి 25 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, అన్ని అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దార్-జి.సుభద్రమ్మ, డిటి-పఠాన్ బాబు ల ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో కలిసి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ జి.సుభద్రమ్మ, డిటి- పఠాన్ బాబు లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మరియు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఓటు ఎంతో అమూల్యమైనదని అన్నారు. అర్హత కలిగిన యువతీ యువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాకుండా, గణతంత్రాన్ని బలోపేతం చేసే ఒక పవిత్రమైన పౌర బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ప్రజలందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ డి.ఖాజాబీ, విఆర్వోలు శివన్న, మహబూబ్ సాహెబ్, కలిముల్లా, రాముడు, మక్బూల్ భాష, తదితర విఆర్వోలు, వీఆర్ఏలు, ఆయా గ్రామాల ఓటరు మహాశయులు పాల్గొనడం జరిగింది.


## ఎమ్మిగనూరు జిల్లా కు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి






**ఎమ్మిగనూరు, జనవరి, 25,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు జిల్లా కోసం దాదాపు 22వ రోజు ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో దీక్షలో కొనసాగుతున్నాయి. మాజీ కాంగ్రెస్ మంత్రి మూలింటి మారెప్ప గారు ఎమ్మిగనూరు జిల్లా సాధన జేఏసీ శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఆదోని కంటే ఎమ్మిగనూరు జిల్లా కావడానికి ఎక్కువ శాతం ఆస్కారం ఉన్నదని మారెప్ప గారు తెలిపారు. నిన్నటి రోజున ఆదోని బంద్ ప్రభావం పెద్దగా కనిపించకపోవడం ప్రజలు సంపూర్ణంగా తిరస్కరించటం ఎమ్మిగనూరు జిల్లాకి లైన్ క్లియర్ అయినట్టేనని ఎమ్మిగనూరు జేఏసి నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ బంద్ వ్యతిరేకతతోనైనా అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు ఎమ్మిగనూరు గురించి ఆలోచన చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఆదోనిలో పరిశ్రమలున్న వాణిజ్య వ్యాపార సంస్థలు ఉన్న త్రాగడానికి నీరు లేకపోవడం మరియు ప్రభుత్వ భూములు లేకపోవడం ఆదోని జిల్లాకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్ని అర్హతలు అన్ని భౌగోళిక పరిస్థితులు అనుకూలిస్తున్న ఎమ్మిగనూరు జిల్లాకు ప్రభుత్వం తప్పకుండా అంగీకరిస్తుందని జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్ చిన్న ప్రసాద్ రాజోలప్ప గోవిందమ్మ బతుకమ్మ రాము నాని తదితరులు పాల్గొన్నారు

## రేపటి నుంచి బోలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు



**గుత్తి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి మండలం తొండపాడు బొల్లికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని ఆలయ ఈవో శోభ ఆదివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. ఈ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. బ్రహ్మోత్సవాలు 9 రోజులపాటు జరుగుతాయన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల విహారయాత్ర




**గుత్తి జనవరి 25 : (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఆదివారం ఫేస్ సేవెన్ ఎక్స్‌పోజర్ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పవన్ యాదవ్, ప్రిన్సిపల్ ప్రశస్త కుమారి మరియు ఉపాధ్యాయులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ యాదవ్,ప్రిన్సిపల్ ప్రశస్త కుమారి మాట్లాడుతూ..పీఎం నిధులతో ఈ విజిట్ లో భాగంగా యాగంటి, మహానంది 6 తరగతి నుంచి ఇంటర్ వరకు 350 విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించి పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన ఎపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా ఇసుకెలా గోపాల్.



**గుత్తి జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన ఎపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా గుత్తి పట్టణానికి చెందిన ఇసుకెల గోపాల్ ను నియమించారు.ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని ఇసుకలా గోపాలకు ఆర్య వైశ్య ఫెడరేషన్ వారు అందజేశారు. ఇసుకెల గోపాల్ మాట్లాడుతూ..ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులు రాకేష్, కోన శ్రీనివాసరావు, టీజీ వెంకటేష్, యువజన విభాగమ గౌరవ అధ్యక్షులు చీమకుర్తి కిషోర్, అధ్యక్షులు గాజులపల్లి అభినయ్ మరియు మంత్రి టీజీ భరత్ గుంతకల్ మాజీ ఎమ్మెల్యే కొట్రకే మధుసూదన్ గుప్తా బ్రదర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. యువజన విభాగలము గల సమస్యలపై దృష్టి పెట్టి యువజన విభాగాన్ని ముందుకు తీసుకువెళ్తానన్నారు.

## రెడ్డిపల్లి కట్టమీద ఘనంగా అన్నదాన కార్యక్రమం

**వాల్మీకుల 18వ తిరుమల కు మహా పాదయాత్ర.**





**ఓబులవారిపల్లి జనవరి 25 రిపబ్లిక్ న్యూస్.**
వాల్మీకుల 18వ తిరుమలకు మహా పాదయాత్ర పురస్కరించుకొని పుల్లంపేట మండలం రెడ్డిపల్లి కట్టమీద శ్రీ లక్ష్మీనరసింహస్వామి సమక్షంలో వాల్మీకుల నాయకుడు ఎం శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగినది, వాల్మీకి సంఘం రాజంపేట వారు తిరుమలకు మహా పాదయాత్ర చేయుచు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా సంఘం నాయకుడు ఎం శంకరయ్య మాట్లాడుతూ ఈ మహా పాదయాత్ర సందర్భంగా ఆ ఏడుకొండల వెంకన్న స్వామి వాల్మీకుల పట్ల దయ, జాలి చూపుతారని ఆశిస్తూ సమాజంలో అనాదిగా వాల్మీకులు సామజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అనగ తొక్కబడ్డామని, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులను గుర్తించి,మా హక్కులు మాకు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు,అనంతరం అయన మాట్లాడుతూ ఒంటిమిట్ట లో వాల్మీకి మహర్షి దేవాలయం నిర్మించాలని, ఊటుకురులోని భక్తకన్నప్ప జన్మస్థలంను పుణ్యక్షేత్రంగ అభివృద్ధి చేయాలని, రాజంపేట పట్టణంలో రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి దేవాలయ నిర్మాణంకు ప్రభుత్వ స్థలం కేటాయించాలి, అన్నమయ్య నడచిన కాలిబాటను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, సుబ్బారామయ్య, ధర్మయ్య, శివయ్య స్వామి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## కార్మిక హక్కులకై ఉద్యమించాలి

**ఐ ఎఫ్ టి యూ నగర జనరల్ కౌన్సిల్**

**మౌర్య హాస్పిటల్ డైరెక్టర్ డా.వసీం హసన్ రాజా**






**కర్నూలు ప్రతినిధి,జనవరి 25,( రిపబ్లిక్ న్యూస్ ):**
కార్మిక హక్కులకై ఉద్యమించాలని మౌర్య హాస్పిటల్ డైరెక్టర్ డా.వసీం హసన్ రాజా పిలుపునిచ్చారు.
స్థానిక కర్నూలు నగరంలో ఐ ఎఫ్ టి యూ నగర జనరల్ కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ కు నగర అధ్యక్షుడు మనోహర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మౌర్య హాస్పిటల్ డైరెక్టర్ డా.వసీం హసన్ రాజా, ఐ ఎఫ్ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకప్ప మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో రెండో విడత అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటులో తనకున్న బలంతో 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోతున్నట్లు ప్రకటించిందన్నారు. 8 గంటల పని దినాన్ని సాధించడానికి కార్మిక వర్గం అనేక సమస్యల పోరాటాలు చేసిందని కానీ నేడు బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని చేయాలని కార్మికల శ్రమ దోపిడీ చేయడానికి ఉందన్నారు. ప్రతి కార్మికులకు కనీస వేతనం రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులకు రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆటో మోటార్, హమాలి రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, పాత ఉపాధి హామీ పథకం రోజులు పెంచి అమలు చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దుకే సాగే నిరంతర పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటస్వామి, పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఐ ఎఫ్ టి యూ నాయకులు నరసన్న, సురేష్ నాయక్ తిరుపాల్, రవి, మల్లికార్జున, అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా నాయకుడు రాజు మొదలైన వారు పాల్గొన్నారు .

### నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి టి.తిరుపాల్, ఉపాధ్యక్షులు బాబు,సహాయ కార్యదర్శులుగా మల్లికార్జున, విజయ్ కోశాధికారిగా రవి, సభ్యులుగా నాని,రాజు, అంజి, వీరష్, కలందర్ తో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఓటరుగా గర్వపడండి.. ఓటు వేసేందుకు సిద్ధంగా ఉండండి

## 18 సం"లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి -ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్





**అనంతపురం కలెక్టరేట్, జనవరి 25,( రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురం నగరం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా భారత్... నా ఓటు.. భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే నినాదంతో.. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవము కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మల్లికార్జున, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 సందర్భంగా ఆహుతులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాస్పెక్టివ్ ఓటర్ల ప్రతిజ్ఞతో ప్రారంభించారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషన్, న్యూఢిల్లీ వారి డాక్యుమెంటరీ వీడియోను అందరూ తిలకించారు.

**ప్రజాస్వామ్యానికి ఓటు చాలా విలువైనది**

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 25వ తేదీన భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవము నిర్వహించడం జరుగుతోందన్నారు. భారత ఎన్నికల సంఘం నేటి దినాన ప్రారంభమైందని, దానిని పురస్కరించుకుని మనం ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించు కుంటున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, 17 సం.లు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఓటు చాలా విలువైనదన్నారు. మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని, మన దేశంలో 96 కోట్లకుపైగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని, ఇంకనూ చాలా మంది ఓటరుగా నమోదు కావాల్సి ఉందని, 35 కోట్లు జనాభా ఉన్న యుఎస్ఏలో మన దేశం తర్వాత అత్యధికంగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారన్నారు. 1950 నుంచి ఎన్నో సవాళ్లు ఎదురైనా భారత ఎన్నికల కమీషన్ భారత దేశంలో ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగిందని, ఎంతో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహిస్తోందన్నారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటింగ్ అనేది దేశ అభివృద్ధికి, పరిపాలనకు ఎంతో ముఖ్యమైనదని, ఓటు అనేది చాలా ప్రధానమని, దీని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ గురించి మనమందరం గర్వపడాలని, ఎన్నికల నిర్వహణకు ముందు, తర్వాత అనేక రకాల ప్రక్రియలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటు ముఖ్యమైనదని, ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా ప్రతి ఒక్కరూ గర్వపడండి.. ఓటు వేసేందుకు సిద్ధంగా ఉండండని సూచించారు. ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు.

**మొదటిసారి ఓటర్లకు ఎపిక్ కార్డులు పంపిణీ**

డిఆర్ఓ మాట్లాడుతూ మనం అందరూ ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు లేని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, నైతికతతో ఓటు వేయాలన్నారు. ఓటింగ్ లో యువత పూర్తిగా పాల్గొనాలని, ఓటుపై అందరికి అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు అందరి చేత ఓటర్ల దినోత్సవము ప్రతిజ్ఞను డిఆర్ఓ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను ఇంచార్జి కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు సన్మానించారు. తదనంతరం మొదటిసారి ఓటు హక్కు వచ్చిన ఓటర్లకు ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. ఆ తరువాత జాతీయ ఓటర్ల దినోత్సవము సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఇతర పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న డిటీలు, సీనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఆర్ట్స్ కళాశాల సహ ప్రిన్సిపాల్ సహదేవుడు, తహసీల్దార్లు మోహన్ కుమార్, విజయకుమారి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బృంద, ఎన్నికల ఆపరేటర్ లు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి.



**కుప్పం జనవరి 25,( రిపబ్లిక్ న్యూస్ ):**కుప్పం నియోజకవర్గం కుప్పం మండలం అడవి బూదుగురు గ్రామంలో బహుజన సేన ఆధ్వర్యంలోఅనగా ఆదివారం నాడు 25 /01/2026 రోజున అడవి బూదుగురు గ్రామంలో కమిటీ ఏర్పాటు చేస్తూ ఈ కమిటీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల క్రిస్టియన్ల ఐక్యతతో బహుజన రాజ్యాధికార దిశగా ప్రయాణించాలి ఈ కమిటీలో భాగంగా బహుజన వ్యవస్థాపకులు శ్రీ చందు గారి ఆదేశాల మేరకు.... బహుజన సేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ గారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల మీద జరుగుతున్న దాడులు.... మీద స్పెషల్ డిఎస్పీలు ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది... ప్రభుత్వం ద్వారా ఎస్సీ ఎస్టీ సబ్ నిధులు గ్రామస్థాయి ప్రజలకు చేరే విధంగా నిజమైన అర్హులను గుర్తించాలని కోరారు ఈ కమిటీలో భాగంగా అడవి భూదుగురు గ్రామంలో నివసించేటువంటి దళితులు గ్రామ ప్రజలు పెద్దలు యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనీ తాము ఎల్లప్పుడూ అంబేద్కర్ ఆశయాలను నడుచుకునే విధంగా మేము అంతా బహుజనసేన వెంట నడుస్తామని చెప్పడం జరిగింది.... అలాగే బహుజన నియోజకవర్గం అధ్యక్షులు మహేష్ కుమార్ గారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం లో బహుజన సేన సంస్థలో ఉన్నటువంటి యువత కు ఎటువంటి సమస్య వచ్చిన తమ ముందుండి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ చెప్పడం జరిగింది.... ఫిబ్రవరి 5 న కుప్పంలో భారీ బహిరంగ సభ ఎస్సీ ఎస్టీల మీద దాడులు ముస్లిం క్రిస్టియన్స్ మీద దాడులు ఖండిస్తూ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పి అడవి బూదుగురు గ్రామస్తులంతా కూడా ఈ బహిరంగ సభకు పాల్గొని విజయవంతం చేస్తామని చెప్పడం జరిగింది.... అడవి భూదుగురు గ్రామంలోని కమిటీ వేయడానికి వచ్చిన బహుజన నాయకులు రాష్ట్ర కార్యదర్శిగోవిందప్ప చిత్తూరు జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు,కుమార్.... కుప్పం క్రిస్టియానిటీ యూనియన్ అధ్యక్షులు యోనా పాస్టర్, అరుణాచలం గ్రామంలో ఎన్నికల భాగంగా, దేవేంద్ర, రమేష్, సందీప్, అన్బు, సెందిల్, లోకేష్,శివ, కార్యవర్గ సభ్యులు బహుజన బృందం కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ మహేష్ కుమార్ శాంతిపురం మండలం అధ్యక్షులు జయచంద్ర...

# బ్రేక్ ఫెయిల్ తప్పిన పెను ప్రమాదం

## పదిమందికి గాయాలు బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు





**బనగానపల్లె జనవరి 25 రిపబ్లిక్ (న్యూస్)**
హైదరాబాద్ ఎల్బీనగర్‌కు చెందిన ఒకే కుటుంబానికి సంబంధించిన 24 మంది శ్రీ సాయి బాలాజీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో అలంపూర్ జోగులాంబ దర్శనం చేసుకుని, ఆదివారం యాగంటి ఉమామహేశ్వర స్వామి దర్శనార్థం వెళ్తుండగా ఘోర ప్రమాదం త్రుటిలో తప్పింది.బనగానపల్లి మండలం కటికవానికుంట ఘాట్ రోడ్డు సమీపంలో బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో, డ్రైవర్ అప్రమత్తమై పక్కనే ఉన్న మట్టి కుప్పను ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న పదిమందికి గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన వారిని హుటాహుటిన బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ప్రమాదంపై పోలీసులు విచారణ చేపట్టారు.

# డివిజన్ పార్టీ కార్యాలయం ఘనంగా ప్రారంభోత్సవం

## ప్రారంభించిన జిల్లా జనసేన అధ్యక్షులు టిసి వరుణ్ -ప్రతి డివిజన్ లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటుకు కృషి







**అనంతపురం ప్రతినిధి, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్):**

నగరంలో రథసప్తమి శుభ సందర్భంగా తేజస్ రాయల్ ఆధ్వర్యంలో 15వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీ.సి.వరుణ్ హాజరయ్యారు. అంతకుముందు పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అనంతపురము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, తేజస్ రాయల్ రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏ రకంగా ముందుకెళు_న్నారో రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. అరాచక పాలన నుంచి ఒక మంచి ప్రభుత్వంలో రాష్ట్రం ఉందంటే అది కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. అందులో భాగంగా పంచాయతీరాజ్ శాఖ, వివిధ శాఖలను కలుపుకున్న ముందుకు వెళ్తున్నారన్నారు. ఆయన దయతో తమకు అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ బాధ్యతలను తమకు అప్పగించారన్నారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానన్నారు. స్విమ్మింగ్ పూల్స్, మహిళా టాయిలెట్స్, సెంట్రల్ లైటింగ్స్, పార్కులు ప్రతి ఒక్క అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని,తేజస్ రాయల్ కు జనసేన పార్టీలో మంచి స్థానం ఉంటుందని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో జనసేనను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రాబోవు రోజుల్లో అనంతపురంలో ప్రతి యొక్క డివిజన్ లో జనసేన పార్టీ కార్యాలయాలయను ఏర్పాటుకు కృషి చేస్తామని తెలియజేశారు.

**రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతాం**

నగర అధ్యక్షులు పొదిలి బాబురావు మాట్లాడుతూ

జనసేన పార్టీ అనంతపురం అర్బన్ నియోజకవర్గం లో బలంగా ఉందని పేర్కొన్నారు. అందులో భాగంగా మూడు సంవత్సరాల క్రితం నారాయణపురం పంచాయతీలో జనసేన కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. కమలా నగర్ లో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి విద్యావంతుడు తేజస్ రాయల్ ముందుకు వచ్చారన్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ సత్తా ఏమిటో తెలియజేస్తామన్నారు.

**జనసేన పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా**

డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్,నగర అధ్యక్షులు పొదిలి బాబురావుకు తేజస్ రాయల్ కృతజ్ఞతలు తెలియజేశారు. నాపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రావు మున్సిపల్ ఎలక్షన్లలో విజయం సాధించి చూపిస్తా మన్నారు. అందులో భాగంగాటీ.సీ.వరుణ్ గారి నాయకత్వంలో జనసేన పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తేజస్ రాయల్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నగర, జిల్లా కమిటీ నాయకులు, డివిజన్ ఇంచార్జ్ లు, వీరమహిళలు, జనసైనికులు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# మండల విద్యాశాఖ అధికారి మరియు హెడ్మాస్టర్ పై సస్పెన్షన్ వేటు





**బనగానపల్లి జనవరి 25 రిపబ్లిక్ (న్యూస్)**కొన్ని రోజులుగా బనగానపల్లె ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు అందించే కోడిగుడ్లు మిస్సింగ్ పై స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారులు రికార్డులు పరిశీలించిన అనంతరం శనివారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో హెడ్ మాస్టర్ గా విధులు నిర్వహించిన రామకృష్ణ( ప్రస్తుతం మండల విద్యాశాఖ అధికారి, కొలిమిగుండ్ల), ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న హెడ్మాస్టర్ శ్రీనివాసులు ఇద్దరిని సస్పెన్షన్ చేస్తూ రీజినల్ జాయింట్ డైరెక్టర్, కడప వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మండల అధికారులు ఉత్తర్వులు ఇద్దరికీ పంపించారు. జనవరి నెల 2025 నుండి డిసెంబర్ నెల 2025 వరకు చేపట్టిన రికార్డుల అవకతవకలపై పరిశీలించి 42007 వేల కోడిగుడ్లు ఇద్దరి హయాంలో అవకతవకలు జరిగినట్టు జిల్లా అధికారులు నిర్ధారించారు. అనంతరం ప్రస్తుతం రామకృష్ణ,మండల విద్యాశాఖ అధికారి, కొలిమిగుండ్ల మరియు ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు ఇద్దరినీ సస్పెండ్ కు గురి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# నంద్యాల జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

## 17 సంవత్సరాల లోపు బాల బాలికల చదరంగం పోటీలు



**నంద్యాల బ్యూరో, జనవరి 25,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఆదివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు బాల బాలికల ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ అధ్యక్షులు, కామినేని పల్లె సర్పంచ్ మేరువ చిన్న నరసింహారెడ్డి చదరంగం బోర్డ్ పై పావులు కదిలించి లాంఛనంగా టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధాశక్తిని పదును పెడుతుందన్నారు. విద్యార్థులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సాయి పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని అన్నారు.మేరువ చిన్న నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా గెలుపు,ఓటములను స్వీకరించే ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. గెలిచినవారు మళ్లీ గెలవాలని, ఓటమి చెందిన వారు నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో గెలుపు సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్, నరసింహారెడ్డి, నాగేశ్వరరెడ్డి, క్రీడాకారులు వారి శిక్షకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కనకదుర్గమ్మను దర్శించుకున్న కర్నూల్ఎంపీ బస్తిపాటి నాగరాజు



**విజయవాడ ప్రతినిధి, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం రోజున,విజయవాడలోని కనక దుర్గమ్మ అమ్మవారిని కర్నూలు ఎంపీబస్తిపాటి నాగరాజు దర్శించుకున్నారు.సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ఆయన, అనంతరం దుర్గమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వేదపండితులు కర్నూల్ఎంపీనాగరాజుకి వేదాశీర్వచనాలను అందించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను, శేసవస్త్రాలను అందచేశారు



## ఇన్‌స్టాలో పరిచయమైన యువతిపై అత్యాచారం

**తిరుపతిజనవరి 25:** ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ యువకుడు మాయ మాటలుచెప్పి... దళిత యువతిపై అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది.పోలీసుల కథనం మేరకు...కడప జిల్లా బద్వేలుకు చెందిన వీర యశ్వంత్ (21) చిత్తూరులో బీటెక్ చదువుతున్నాడు. తిరుపతి రూరల్ మండలానికి చెందిన 19 సంవత్సరాల యువతితో ఇన్‌స్టాగ్రామ్‌లో అతనికి పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఈ నేపథ్యంలో 21న తిరుపతికి వచ్చిన యశ్వంత్ హోటల్లో దిగి యువతిని ఆహ్వానించాడు.ఆమె రాగా మద్యం సేవించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో అలిపిరి పోలీసులు కేసు నమోదుచేసి హోటల్ గదిలో ఆధారాలు సేకరించారు. అలాగే యువతికి రుయాస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు.

## అరసవల్లిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

### లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు.. ఫలితమివ్వని ముందస్తు ఏర్పాట్లు

### పోలీసుల తీరుపై భక్తుల అసహనం



**శ్రీకాకుళం, జనవరి 25:** శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు.. ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. అరగంటలోనే స్వామివారి దర్శనం పూర్తిచేస్తామని.. సామాన్య భక్తులకే అత్యంత ప్రాధాన్యమిస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధుల ముందస్తు ప్రకటనలు మాటలకే పరిమితమయ్యాయి. భక్తులను క్యూలైన్లలోకి పంపేందుకు పోలీసులు ఎక్కడికక్కడ రోడ్లపై నియంత్రించడంతో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఏ దర్శనానికి ఏ లైన్లలోకి వెళ్లాలనే సమాచారంలో అస్పష్టత ఏర్పడింది. క్యూలైన్లను నేరుగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి పరిశీలించారు. సుమారుగా 2 లక్షల మందికిపైగా దర్శించుకున్నట్టు అధికారుల అంచనా. స్వామివారిని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ తదితరులు దర్శించుకున్నారు.

# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య వైజ్ఞానిక సదస్సు

### వైద్యులు నిరంతరం తమ వైద్య పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి: డాక్టర్ రవి కృష్ణ







**నంద్యాల బ్యూరో, జనవరి 25,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ఐఎంఏ, నంద్యాల యూరాలజీ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ అకాడమిక్ విభాగం,మహిళా వైద్య విభాగం నిర్వహణలో ఆదివారం స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో వైద్య వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ శాఖకు చెందిన 14 మంది వివిధ స్పెషాలిటీ విభాగాలకు చెందిన వైద్యనిపుణులు మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించి వైద్య రంగంలో వస్తున్న వినూత్న విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన, నంద్యాల యూరాలజీ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ భార్గవ్ రెడ్డి పర్యవేక్షణలో ,ఐఎంఏ నంద్యాల అకాడమిక్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత ల నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఒకే శాఖ కు చెందిన 14 మంది వైద్య నిపుణులు వక్తలుగా సదస్సు నిర్వహించడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం విశేషమని అన్నారు. వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకుంటూ నూతన ఆవిష్కరణలు, చికిత్సలు గురించి తెలుసుకోవాలని, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. అందుకోసమే ఈ నిరంతర వైద్య విద్యా సదస్సులు వైద్యుల కోసం నిర్వహిస్తున్నామని అన్నారు.ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా వచ్చిన డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ మెడికల్ కౌన్సిల్ ఈ సదస్సుకు రెండు అకాడమిక్ క్రెడిట్ పాయింట్స్ కేటాయించారని, ప్రాక్టీస్ చేస్తున్న ప్రతి వైద్యుడు సంవత్సరానికి ఇటువంటి ఆరు పాయింట్లు కలిగి ఉండాలని, వారు తమ రిజిస్ట్రేషన్ ను రెన్యువల్ చేసుకునే సమయంలో ఈ పాయింట్లను పరిగణనలోనికి తీసుకుని మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయడం జరుగుతుందని అన్నారు.సదస్సులో వివిధ అంశాలపై డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, డాక్టర్ వరదరాజ్, డాక్టర్ హిందూమతి, డాక్టర్ కోటి శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ రవీందర్, డాక్టర్ శ్రీ హర్ష, డాక్టర్ శివ, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ పవన్ ప్రసంగించారు.ఐఎంఏ నంద్యాల అకాడమిక్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత, కోఆర్డినేటర్ డాక్టర్ సుష్మ, కోశాధికారి డాక్టర్ శశికిరణ్ లు ఈ సదస్సు నిర్వహించారు.సదస్సుకు అధిక సంఖ్యలో నంద్యాల పరిసర ప్రాంతాల వైద్యులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ వసుధ, డాక్టర్ హరిత, నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శి డాక్టర్ శైలజ, గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద పాల్గొన్నారు.

# ఏడు వాహనాలపై ఏడు కొండలవాడి వైభవం

### తిరుమలలో ఘనంగా రథసప్తమి వాహన సేవలు -వరుస సెలవులతో భారీగా తరలివచ్చిన భక్త జనం

**తిరుమల, జనవరి 25:**

తిరుమలలో ఆదివారం రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తయిన మలయప్పస్వామి ఏడు ప్రధాన వాహనాలపై కొలువుదీరి మాడవీధుల్లో విహరించి భక్త కోటిని కటాక్షించారు. శని, ఆదివారంతో పాటు సోమవారం గణతంత్ర దినోత్సవ సెలవు కావడంతో భక్తులు భారీసంఖ్యలో కొండకు చేరుకున్నారు. ఆదివారం వేకువజాము 5.30 గంటలకు వాహన మండపం నుంచి సూర్యప్రభ వాహనంపై మలయప్పస్వామి బయల్దేరి ఆలయ వాయవ్య మూలలోకి వేంచేశారు. 7.10 గంటల తర్వాత హారతి సమర్పించి వాహన సేవను కొనసాగించారు. అనంతరం చిన్న శేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్ర ప్రభ వాహనాలపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించారు. మధ్యాహ్నం పుష్కరిణిలో చక్రస్నానం వైభవంగా జరిగింది. రాత్రి చంద్రప్రభ వాహనం వరకు




రద్దీ కొనసాగింది.ఆదివారం వేకువజాము సమయానికే మాడవీధులు భక్తులతో నిండిపోవడంతో ఎక్కడికక్కడ గేట్లు మూసివేశారు. రాంభగీచా గేటు వద్ద భక్తులు లోపలకు వెళ్లేందుకు దూసుకొచ్చారు. పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేసిన సందర్భంలో కొంతమంది భక్తులు కిందపడిపోయారు.

# రాజ్యాంగ అమలుకు పునాది గణతంత్రం

## నేడు 77వ భారత గణతంత్ర దినోత్సవం

**ఢిల్లీ, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్)**

జనవరి 26వ తేదీన మనం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్నాము. దీని కోసం దేశవ్యాప్తంగా ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రతిచోటా దేశభక్తి గీతాలు వినిపిస్తాయి. అయితే గణతంత్ర దినోత్సవం అంటే మన రాజ్యాంగ దినోత్సవానికి సంబంధించిన విషయం అని చాలా మందికి తెలియదు. వాస్తవానికి మన రాజ్యాంగం జనవరి 26, 1950న అమలులోకి వచ్చింది. అయితే ఇది రెండు నెలల ముందుగానే పూర్తయింది. కానీ దీన్ని అమలు చేయడానికి రెండు నెలల పాటు వేచి ఉండాల్సి వచ్చింది. రెండు నెలలు ఎందుక లేట్ అయిందో ఇప్పుడు తెలుసుకుందాం.

### నవంబర్ 26, 1949న రాజ్యాంగ ఆమోదం

భారతదేశం ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం పొందింది. అయితే జనవరి 26, 1950న రాజ్యాంగాన్ని స్వీకరించి.. ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మారింది. అయితే ఇక్కడ తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే.. భారతదేశ రాజ్యాంగం నవంబర్ 26, 1949న పూర్తయింది. కానీ అది అమలులోకి రావడానికి రెండు నెలలు పట్టింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాలు.. 11 నెలల 18 రోజులు పట్టింది. భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్. భీమ్ రావ్ అంబేద్కర్ దీనిని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు.

### గణతంత్ర దినోత్సవం ఎందుకు జరుపుకుంటారు?

ప్రతి సంవత్సరం మనం గణతంత్ర దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటామో ఇప్పుడు తెలుసుకుందాం. జనవరి 26, 1930న భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ ప్రకటించింది. ఈ చారిత్రక ప్రాముఖ్యతను గౌరవించటానికి డాక్టర్. బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ.. రాజ్యాంగం రూపొందించింది. తర్వాత భారతదేశంలో జనవరి 26, 1950న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అటువంటి పరిస్థితిలో ఈ రోజున భారత జాతీయ జెండాను ఎగురవేస్తూ భారత గణతంత్ర రాజ్యానికి సంబంధించిన చారిత్రక జననం ప్రకటించారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు.

### రెండు నెలల తర్వాత ఎందుకు అమలైంది?

భారత రాజ్యాంగం ఏర్పడిన తర్వాత.. దానిని అమలు చేయడానికి రెండు నెలల సమయం పట్టింది. దీనికి కారణం మీకు తెలుసా? 1930లో జనవరి 26న లాహోర్ సమావేశంలో కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ ప్రకటించింది. అటువంటి పరిస్థితిలో నవంబర్ 26, 1949న రాజ్యాంగం ఏర్పడినప్పటికీ.. జనవరి 26 కోసం ఎదురు చూశారు. ఎందుకంటే ఆ సమయంలో దీనిని లాహోర్ సమావేశ ప్రకటనతో అనుసంధానించాలని చూశారు. అందుకే నవంబర్ 29, 1949న రాజ్యాంగం ఏర్పడినా.. జనవరి 26, 1950న అమలులోకి తెచ్చారు.

### గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత

ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి పండుగలా జరుపుకుంటారు. ఈ రోజున ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో గొప్ప కవాతు, శకటాలు, మూడు దళాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 21 తుపాకులతో సెల్యూట్ చేస్తారు. ఇది కేవలం సైనిక శక్తి ప్రదర్శన మాత్రమే కాదు. ఇది జాతీయ ఆత్మవిశ్వాసానికి చిహ్నం. స్కూల్స్, ఆఫీస్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపిస్తారు.




### 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు 10,000 మంది ప్రత్యేక అతిథులు

ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగే 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌ను వీక్షించడానికి జీవితంలోని వివిధ రంగాలకు చెందిన సుమారు 10,000 మంది ప్రత్యేక అతిథులను, వారి జీవిత భాగస్వాములతో సహా ఆహ్వానించారు. 2026 జనవరి 26న జరిగే ఈ కార్యక్రమానికి అన్నీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ అతిథులలో ఆదాయం, ఉపాధి కల్పనలో ఆదర్శప్రాయమైన పని చేసిన వ్యక్తులు, ప్రముఖ ఆవిష్కర్తలు, పరిశోధకులు, స్టార్టప్‌లు, స్వయం సహాయక బృందాలు, కీలక ప్రభుత్వ కార్యక్రమాల కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు ఉన్నారు. దేశ నిర్మాణానికి వారు చేసిన సేవలను గౌరవించడం, జాతీయ ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం అనే లక్ష్యంతో వారిని ఆహ్వానించినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఈ ప్రత్యేక అతిథులకు కర్తవ్యపథ్‌లో ప్రముఖ స్థానాల్లో ఆసనాలు కేటాయించబడతాయి. వేడుకలతో పాటు, వారు నేషనల్ వార్ మెమోరియల్, పీఎం సంగ్రహాలయ, ఢిల్లీలోని ఇతర ప్రముఖ ప్రదేశాలను సందర్శించడానికి కూడా ఏర్పాట్లు చేయబడ్డాయి. వారికి సంబంధిత మంత్రులతో సంభాషించే అవకాశం కూడా లభిస్తుంది. ఇదిలా ఉండగా, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుండి అందిన పలు ఉగ్రవాద ముప్పు హెచ్చరికల దృష్ట్యా, ఢిల్లీ పోలీసులు కర్తవ్యపథ్ మొత్తం న్యూఢిల్లీ జిల్లా వ్యాప్తంగా విస్తృతమైన, సాంకేతికత ఆధారిత భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

ఈ సంవత్సరం, గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం ఏర్పాటు చేసిన సీటింగ్ ప్రాంతాలకు భారతీయ నదుల పేర్లు పెట్టారు. అతిథుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని, భద్రతా ఏర్పాట్ల విధానంలో కూడా అనేక ముఖ్యమైన మార్పులు చేశారు.

ఆహ్వానించబడిన అతిథులు, టిక్కెట్ హోల్డర్లు అందరూ తమ ఆహ్వాన పత్రాలపై ఉన్న వివరాలను జాగ్రత్తగా చదివి, కేటాయించిన మార్గాలనే ఖచ్చితంగా ఉపయోగించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మార్గాలు, పార్కింగ్, ఎన్‌క్లోజర్‌లకు సంబంధించిన పూర్తి సమాచారం రక్షణ మంత్రిత్వ శాఖ, ఢిల్లీ పోలీసుల వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంది.

### 982 మంది పోలీసులకు అవార్డులు

రిపబ్లిక్ ఉసందర్భంగా 982 మంది పోలీసులకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. పోలీసులు, ఫైర్ సిబ్బంది, హోంగార్డులు గ్యాలెంటరీ, సర్వీస్ మెడల్స్ పొందారు. అలానే రాష్ట్రపతి అవార్డులకు ఆరుగురు సీబీఐ అధికారులు ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 25 మందికి పోలీస్ మెడల్స్ అందుకోనున్నారు. హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్‌రెడ్డి(తెలంగాణ) గ్యాలెంటరీ అవార్డుకు ఎంపికయ్యారు. అలానే ఏఎస్పీ ఆర్.ఎం.కె.తిరుమలాచారి(ఏపీ)కి ప్రెసిడెంట్ మెడల్, అదనపు ఎస్పీ జి.ఎస్. ప్రకాష్‌రావు(తెలంగాణ) ప్రెసిడెంట్ మెడల్ పొందారు.

తెలంగాణ నుంచి ఎస్‌ఐ దామోదర్‌రెడ్డికి ప్రెసిడెంట్ మెడల్(పీఎస్‌ఎం) దక్కింది. అలానే మెడల్ ఫర్ మెరిటోరియస్ విభాగంలో 12 మంది ఎంపికయ్యారు. ఐజీ సుమతికి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డు లభించింది. ఎంఎస్‌ఎం ఫైర్ విభాగంలో ముగ్గురికి అవార్డులు దక్కాయి. ఎంఎస్‌ఎం హోంగార్డు, సివిల్ డిఫెన్స్ విభాగంలో ముగ్గురు, ఎంఎస్‌ఎం కరెక్షనల్ సర్వీస్ విభాగం ఇద్దరు అవార్డులకు ఎంపికయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంఎస్‌ఎం కరెక్షనల్ సర్వీస్ విభాగంలో ముగ్గురు, మెడల్ ఫర్ మెరిటోరియస్ విభాగంలో 15 మంది అవార్డు అందుకోనున్నారు.



## 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్ర ఆయుధమని బి ఆర్ఎస్ యువ నాయకులు దుర్గయ్య



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 25( రిపబ్లిక్ న్యూస్)** ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ మండలం బి ఆర్ ఎస్ యువ నాయకులు దుర్గయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఒక వజ్ర ఆయుధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకొని వినియోగించుకోవాలని 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ పార్కులో నిర్వహించిన పత్రిక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి కొత్తగా ఓటర్ నమోదు నియమించుకున్న యువతి యువకులు ఎలాంటి మద్యానికి డబ్బులకు ఓటును అమ్ముకునే విధంగా మనము మన తల్లిదండ్రులను మన కుటుంబ సభ్యులను నిజాయితీగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఇచ్చిన ఓటు హక్కు నిజాయితీ నాయకుడు ప్రజా సామ్యంలో ప్రజలకు అనుగుణంగా ఉండి ఎలాంటి ప్రలోభాలకు పాల్పడకుండా ఉండే నాయకుడిని ప్రజాస్వామ్యమైన పద్ధతిలో మనము ఓసే ఓట్లు నిజాయితీగా ఉండేలా మనమే నిర్ణయించుకునే ఈ ప్రక్రియలో భాగస్వాములుగా మనం ఉంటాము కాబట్టి కచ్చితంగా మనము మన కుటుంబ సభ్యులను సరైనదాలను నడిపించినట్లయితే సరైన నాయకున్ని ఎన్నుకునే విధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఎన్నో త్యాగాలు చేసి మనకు ఇచ్చిన ఓటు హక్కును నోటుకో మద్యానికో వేసే ఓటు విలువ నిలబడే వ్యక్తికి మన ఓటు విలువ తెలియక పోతుంది కాబట్టి మనపై ఎంతో విశ్వాసం నమ్మకం ఉంచుకొని మనకు ఇచ్చిన ఈ ఓటును నిస్వార్ధంగా సరైన నాయకున్ని ఎన్నుకునే అధికారం మన కల్పించినందుకు ఆయనకు మనం ఎంతో రుణపడి ఉండాల్సిన సందర్భం మన చేతిలో ఉంది కాబట్టి యువతి యువకులకు అందరికీ సరైన నాయకునికి ఓటు వేసి సరైన నాయకున్ని ఎన్నుకునే పద్ధతిలో మనం ప్రయాణించాల్సిన అవసరం ఉందని భావిస్తూ ఈ కార్యక్రమంలో గోపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఓటరు నమోదు పౌరుడి బాధ్యత




**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 25 రిపబ్లిక్ న్యూస్** ఓటర్ నమోదు పౌరుడి బాధ్యతని తాసిల్దార్ పార్వతి అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రెవిన్యూ విద్య శాఖ ఆధ్వర్యంలో గొప్ప ర్యాలీ బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పార్వతి ప్రసంగిస్తూ 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి పౌరుడు పౌరురాలు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఆయుధం లాంటిది అన్నారు. సీనియర్ సిటిజనులను స్థానిక ఉన్నత పాఠశాలలో సన్మానించారు. అదేవిధంగా ఓటు హక్కు పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## బోయకొండ గంగమ్మ దేవస్థానమునకు ఐ యస్ ఓ ధ్రువీకరణ

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 25 రిపబ్లిక్ న్యూస్**




ఏదేని సంస్థ నాణ్యత, భద్రత, సామర్థ్యం, పనితీరు ని నిర్ధారించడానికి ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ దోహదపడుతుంది. వ్యవస్థ పనితీరును నిర్ధారిస్తు ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. బోయకొండ గంగమ్మ దేవస్థానమునకు విశేషమైన చరిత్ర ఉంది. దట్టమైన అటవి ప్రాంతములో కొండపైన ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతొంది. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మగా అమ్మవారు ఇక్కడ కొలువై ఉన్నారు. భక్తుల కోరికలను పుష్పము అడుగుట ద్వారా నివృత్తి చేసుకొనుట, పంటలకు పట్టిన చీడపీడలను తొలగించుటకు అమ్మవారి పవిత్ర తీర్థము చల్లుటకు ప్రసిద్ధిగాంచినది ఈ క్షేత్రం. ప్రస్తుతం ఉప కమీషనరు హోదాలో భక్తులకు సేవలందిస్తున్న దేవాలయం. హిందూ ధర్మము గురించి, ఆలయ నమ్మకము మరియు విశిష్టతను గుర్తిస్తూ మరియు నిర్ధారిస్తూ ఐ సి యల్ సంస్థ ఐ యస్ ఓ రెన్యూవల్ ధృవీకరణ పత్రము మరియు గోశాల సంరక్షణకు సంబంధించి ధృవీకరణ పత్రము దేవస్థానము పేరున రెండు సర్టిఫికేట్లు మంజూరు చేసియున్నారు. ధ్రువీకరణ పత్రాన్ని ఆదివారము ఉప కమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారి ఏకాంబరంనకు సంస్థ ప్రతినిధులు రామలక్ష్మి అందజేశారు.

## వైష్ణవి మాతా ఆలయంలో రథసప్తమి పూజలు

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 25 రిపబ్లిక్ న్యూస్**

చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శ్యామల నవరాత్రుల్లో ఏడవ రోజున రథసప్తమి సందర్భంగా అమ్మవారికి, అభయాంజనేయ స్వామికి, నాగభైరవ స్వామికి ,ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే పంచామృత అభిషేకం చేసి అనంతరం రంగు రంగు పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు చౌడేపల్లి ,పుంగనూరు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఈరోజు ఉభయ దారులుగా పుంగనూరుకు చెందిన శంకరయ్య, మాధవిలు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# రిపబ్లిక్ న్యూస్ కథనానికి స్పందించిన

## బి అర్ ఎస్ యువ నాయకులు కర్రోళ్ల గంగారాం








**హత్నూర :25జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )**

కొన్యాల గ్రామం లో బీరప్ప గుడి దగ్గర వున్నా చెత్తను తొలిగించామని స్టేట్మెంట్ ఇవ్వగానే పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ పట్టించుకోక పోవడం సిగ్గు చేటు అని ఊరు ప్రజలు వెల్లడించారు వెంటనే బంగారం బి అర్ ఎస్ యువ నాయకులు కర్రోళ్ల గంగారాం గారు తన సొంత డబ్బులతో ముందుకొచ్చి సాఫ్ చేయించారు గంగారాం మాట్లాడుతు ఇప్పటికైనా ఊరు అభివృద్ధి కోసం కార్యదర్శి కానీ సర్పంచ్ గారు కానీ స్పందిచని యెడల ఊరోకోబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.


రిపబ్లిక్

పుణ్యక్షేత్రమా?లేక మద్యం బాబుల అడ్డానా?

- భక్తుల మనోభావాలతో చెలగాటం! - పవిత్రతను కాలరాస్తున్న చెత్తాచెదారం!

# అభిజ్ఞ హై స్కూల్ లో 8th అన్యూవల్ డే సెలబ్రేషన్










**హత్నూర :25 జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)**

దౌల్తాబాద్ పట్టణంలో శనివారం రోజు జరిగిన అభిజ్ఞ హై స్కూల్ లో అంగరంగా వైభావంగా అనువ్యల్ డే సెలబ్రేషన్ జరిపారు పిల్లల ఆటపాటలు నాట్య వృత్యాలు దశవతార గేటప్పు విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రుల కళ్ళల్లో చాలా సంతోషాన్ని కనపర్చాయి విద్యార్థుల తల్లి తండ్రులు మాట్లాడుతు అభిజ్ఞ స్కూల్ ఒక మాడల్ మా పిల్లలు ఈ స్కూల్ లో చదివి ఇప్పుడు ఇంజనీర్ చేస్తున్నారు మాకు చాలా గర్వాంగా వుంది అని పేర్కొన్నారు ఈ సెలబ్రేషన్ కు ముఖ్య అతిథులుగా మండలం ఏడుకేషన్ ఆఫీసర్ (వీజూా)సార్ మరియు దౌల్తాబాద్ సర్పంచ్ సంగీత, నర్సింలు, గారు మరియు ఉప సర్పంచ్ గారు కిషోర్, గారు అజ్జు గారు, మాజీ ఎంపీటీసీ సతీష్ గారు,ప్రిన్సిపాల్ సార్ గారు పాల్గొన్నారు అలాగే




స్కూల్ యాజమాన్యం స్కూల్ కరోస్పొండెట్ ప్రశాంతి మేడం మాట్లాతు ఈ ప్రోగ్రాంని సకస్సెస్ చేసినందుకు ఇక్కడికి వచ్చిన అందరికి నాయొక్క కృతజ్ఞతలు అని తెలియజేశారు

# 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరిలో ఆ నలుగురు


ప్రజల ఆశీర్వాదం పొందేది ఎవరో. -వార్డ్ అభివృద్ధికీ మహారాణి కీ పట్టం కట్టాలనుకుంటున్న 6వ వార్డు ప్రజలు.

-యువ నేత సైనికురాలిగా అభివృద్ధి చేస్తాను అంటున్న నేత. -ఆశ, శ్వాస, 6వ వార్డు అభివృద్ధి అంటున్నా జెల్ల అశ్విని తండ్రి (బాగయ్య సౌలు).









**అందోల్ జనవరి 25 ( రిపబ్లిక్ న్యూస్)**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆయా పార్టీల నుండి అశావాహులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు అభ్యర్థి బరిలో నిలిచి ఆ నలుగురు . కాంగ్రెస్ పార్టీ నుంచి రాచకొండ జ్యోతి( ప్రదీప్ గౌడ్),
మ్యాథరి లావణ్య(డేవిడ్ ) వీరిద్దరు కూడా కాంగ్రెస్ పార్టీ టికెట్ మాకే వస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు మాకే ఉంటాయని ఒకరికొకరు పోటీ పడుతున్నారు. అదే తరుణంలో రొయ్యల నాగరాణి (సత్యం )టిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకున్నాయని బీఆర్ఎస్ పార్టీ టికెట్ తనకు కాయమని అశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా
జెల్ల అశ్విని మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులు నాకే ఉంటాయని ఒకవేళ టికెట్ నాకు ఇవ్వని యెడల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ 6 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా ఒకరు, కాంగ్రెస్ అభ్యర్థులుగా ఇద్దరూ, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు వార్డు సభ్యుల మద్దతుతో విజయం మాకే ఉంటాయని ఒక్కరికొకరు ధీమా వ్యక్తం చేస్తున్నారు.
అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో తన 6 వ వార్డ్ ని అభివృద్ధి లో నెంబర్ వన్ వార్డ్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆ నలుగురు ఒకరికి ఒకరు ధీమా వ్యక్తం చేసారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

### సాంప్రదాయ బద్ధంగా చక్రస్నానం

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 25 రిపబ్లిక్ న్యూస్**

మండల కేంద్రమైన చౌడేపల్లిలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు చక్ర స్నానాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. చక్రస్నాన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల కుండా శ్రీ మహావిష్ణువు చక్రము శ్రీ లక్ష్మణ ఆంజనేయ సీతా సమేత శ్రీరాముడి విగ్రహాలను ఊరేగించారు ప్రతి ఇంటి నుంచి పూజలు అందుకున్న దేవతమూర్తులు స్థానిక షిరిడి



సాయిబాబా ఆలయం వద్ద గల పుష్కరణలో చక్రస్నాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమాన్ని తొలగించేందుకు చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తజనం హాజరయ్యారు. చక్రస్నాన కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రాతకోటలో 'రాయలసీమ హక్కుల సాధన సభ'

## భూ నిర్వాసితులతో "త్యాగాలకు వెలకడితే..మా త్యాగాలకు లేదా విలువ" పాటను విడుదల






**నంద్యాల జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం వేలాది ఎకరాల భూమిని త్యాగం చేసిన రైతులకు నేటికీ న్యాయం జరగలేదు. లక్షలాది మంది నిరాశ్రయులై ఇతర ప్రాంతాలలో వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారు. ముంపు గురై ఇతర ప్రాంతాలలో నిర్మించుకున్న కాలనీలలో రోడ్లు, త్రాగునీరు లాంటి మౌలిక వసతులు పూర్తిగా కల్పించలేదు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఎంతో అభివృద్ధి చెందింది కానీ ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన ప్రజల జీవితాలు మాత్రం ఇంకా చీకట్లోనే మగ్గుతున్నాయి. ప్రాజెక్టు వలన రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని భావిస్తే సాగునీరు కాదు..కనీసం త్రాగునీటిని కూడా పూర్తి స్థాయిలో ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పగిడ్యాల మండలంలోని నిర్వాసిత ప్రాతం అయిన ప్రాతకోట గ్రామంలో ఆదివారం " రాయలసీమ హక్కుల సాధన సభను " రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించింది. ఈ సభకు నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొని సాగు, త్రాగునీటి సమస్యలను, ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఇంటికి ఉద్యోగ ఇవ్వాలనీ, నిర్వాసితులకు హామీ ఇచ్చిన భూములను అందించాలని, నిర్వాసితులకు విద్య, వైద్య, ఉపాధి, సంక్షమ దిశగా ప్రత్యేక ప్యాకేజి అమలు చేయాలని నిర్వాసితులు డిమాండ్ చేసారు.

గ్రామ పెద్ద అంబటి మోక్షేశ్వరరెడ్డి అద్యక్ష్యత వహించిన ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..శ్రీశైలం ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని ధారపోసిన నిర్వాసితులకు న్యాయం జరిగేది ఎప్పుడని బొజ్జా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అమరావతిలో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక ప్యాకేజి, స్థానికులకే ఉద్యోగ అవకాశాలతో పాటు అన్ని అవకాశాలు కల్పిస్తోన్న ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన రైతులను విస్మరిస్తోందని విమర్శించారు.

పాలకుల దృష్టి అంతా పోలవరం, అమరావతి మీదనే తప్ప అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను వెలకట్టిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకపాత్ర అయిన శ్రీశైలం ప్రాజెక్టు భూ నిర్వాసితుల త్యాగాలు కనిపించడం లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని లేని పక్షంలో భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని బొజ్జా హెచ్చరించారు.నిర్వాసితుల కష్టాలను ప్రతిబింబించేలా రూపొందించిన "త్యాగాలకు వెలకడితే.. మా త్యాగాలకు లేదా విలువ" అనే ప్రత్యేక గీతాన్ని నిర్వాసితుల చేతుల మీదుగా ఆడియో పాటను విడుదల చేశారు. ఈ పాటకు చిన్నారులు చేసిన నృత్యం సభికులను కదిలించింది.

ఈ సభలో వెంకటరెడ్డి, రైతు నాయకులు నస్రుల్లాఖాన్, నందిరైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కం రామసుబ్బారెడ్డి, నీటి మునక నిర్వాసితులు నారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, దివాన్, యాగంటి బసవేశ్వర రైతు సంఘం కన్వీనర్ యం.సి.కొండారెడ్డి, న్యాయవాది అసదుల్లా ప్రజాస్వామ్య పరిరక్షణ హక్కుల వేదిక నాయకులు రామకృష్ణారెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు భాస్కర్ రెడ్డి, కర్నూలు జల సాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన హంగులతో సిపిఆర్ లాడ్జ్ పునఃప్రారంభం



**నంద్యాల, జనవరి 25, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మల సత్రంలోని సి పి ఆర్ లాడ్జ్ నూతన హంగులతో ఆదివారం పునఃప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ పాలకమండలి సభ్యులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవరెడ్డి, ఎస్విఆర్ విద్యాసంస్థల అధినేత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బొమ్మల సత్రంలో నూతన హంగులతో సి పి ఆర్ లాడ్జ్ లో ఏసీ గదులు, నాన్ ఏసీ గదులు రూపొందించబడ్డాయని నంద్యాల జిల్లా కు వచ్చే పర్యాటకులకు, సందర్శకులకు అన్ని వసతులతో అనువైన విధంగా సిపిఆర్ లాడ్జ్ ప్రారంభించడం జరిగిందన్నారు. అధికారులకు, పార్టీ నాయకులకు అందరికీ అందుబాటులో అది తక్కువ ధరకే అన్ని వసతులతో కూడిన ఏసీ, నాన్ ఏసీ గదులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రొప్రైటర్ సురేష్ మాట్లాడుతూ ఈ సద్వినియోగాన్ని నంద్యాల చుట్టుపక్కల ప్రజలు, పర్యాటకులు, సందర్శకులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, ఏపీఎస్ఎస్పిఏ బోర్డు మెంబర్ మంజీరా సీడ్స్ అధినేత రామ మద్దిలేటి, పారిశ్రామికవేత్తలు రామసుబ్బయ్య, అశోక్ రెడ్డి, నందవరం శ్రీనివాసులు, కోరపోలూరు నాగరాజు, కుసుమాంబ కుమారి, తెల్లాకుల రామకృష్ణ, సిమెంట్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# మహా వైభవంగా రథసప్తమి వేడుకలు

## - రథాన్ని బయటికి లాగిన భక్తులు





**మహానంది, జనవరి25, (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ఆదివారం రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి అధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ, ముఖ్య అర్చకులు రాఘవశర్మ, రఘు శర్మ, ధర్మతేజలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. త్రిష పూజ, సూర్య యంత్ర ఆరాధన, మహా సౌర సూర్య నమస్కారాలు, కలశ పూజ, సూర్యఅర్ఘ్యం, రథ ఆవాహనం, సనాతన సంప్రదాయ సూర్య ప్రసాదం సమర్పణ వంటి కార్యక్రమాలను జరిపారు. రథ మండపంలో నుంచి రథాన్ని బయటకు లాగి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ రథసప్తమి ఆదివారం రావడం ఎంతో ప్రత్యేకమన్నారు. ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడికి ఆదివారం ఎంతో ప్రీతికరమని అలాంటి రోజున రథసప్తమి కలిసి రావడం శుభసూచకం అన్నారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ నీలకంఠ రాజు, ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు







**నంద్యాల జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :** ఖండే ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో ఆయుష్ యోగా కేంద్రం నందు ముఖ్య అతిథులుగా డాక్టర్ ఉదయ శంకర్ ,కౌన్సిలర్ కండె శ్యాంసుందర లాల్ హాజరు కాగా రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఆనంద్ గురూజీ సూర్య నమస్కారం యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ఇచ్చాకుల కాలం నుండి భారతదేశంలో పురుడు పోసుకున్న సూర్య నమస్కారాలను పాశ్చాత్య దేశస్తులు పరిశోధనలు చేసి కొద్ది మందిపై సూర్య నమస్కారాలు శిక్షణ ఇచ్చి ఆరు నెలల తర్వాత వారిలో గణనీయమైన మార్పును గమనించారని సూర్య నమస్కారాల వల్ల షుగర్, బీపీ, థైరాయిడ్ పేరా థైరాయిడ్ గ్రంధులు కూడా సాధారణ స్థితిలో పనిచేస్తాయని, బ్యాని పేయిఅ సమస్యతో బాధపడేవారు తేలికపాటి మార్పుతో సమస్యను తొలగించుకోవచ్చని తెలియజేశారు,

ఈ సందర్భంగా అపర్ణ దీపిక మాట్లాడుతూ సూర్య నమస్కారాల మంత్రోచ్చారణ వలన నాడులు స్పందిస్తాయని మాట తీరు స్పష్టంగా ఉంటుందని మూలాధార చక్రం నుండి అనాహత చక్రం వరకు అన్ని నాడులు శుద్ధి చేయబడతాయని మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలియజేశారు.

అతిథులుగా హాజరైన డాక్టర్ ఉదయ్ శంకర్, కండె శ్యామ్సుందర్లాల్ మాట్లాడుతూ సూర్యరశ్మి వల్ల సృష్టిలో 84 లక్షల జీవరాసులు ప్రాణశక్తి తీసుకోవాలన్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలి అంటే సూర్య భగవానుని ప్రార్థించాలి పుట్టిన పిల్లల దగ్గర నుండి జన్మించిన తర్వాత ఉదయాన్నే సూర్య రష్మీ తగలాలని తెలియజేశారు , ఎంతోమంది శాస్త్రజ్ఞులు ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలపై పరిశోధనలు చేశారన్నారు సూర్యుడు 24 గంటలు ఎక్కడో ఒక చోట ఉదయిస్తూనే ఉంటాడు. అటువంటి సూర్య భగవానుని రథసప్తమి వేడుకలను ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో కేంద్రం నందు వేడుకలకు మమల్ని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నిరంతరము యోగాకే పరిమితం కాకుండా సభ్యులను భారత్ వికాస్ పరిషత్ లో చేర్చి సమాజ సేవకు ఇప్పటికీ నేత్రదానం 25 మంది దాకా చేపించారు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమం నందు కండె సులోచన, శాంతి ,టీచర్ వసుమతి ,నాగరాజు, మధు, వెంకటేశ్వర్లు ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా జనార్దన్ రెడ్డి బాధ్యతలు



**మహానంది, జనవరి 25 (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా మహానంది మండలం,తమడపల్లి గ్రామానికి చెందిన శ్యామలా జనార్దన్ రెడ్డి ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి,ఎన్ ఎండి ఫరూక్ ,శ్రీశైల నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిల ఆద్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా మహానంది మండలం ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.



# మిలీనియం బాప్టిస్ట్ చర్చ్ మరియు అమ్మవృద్ధాశ్రమం,లో యుజెఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

## సీనియర్ సంఘ కాపరి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ విడుదల - పండ్ల పంపిణీ

## సామాజిక సేవే జర్నలిస్టుల ధ్యేయం : యుజెఎఫ్ నాయకులు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 25)** జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సమాజ సేవే లక్ష్యంగా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. యుజెఎఫ్ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం నగరంలోని మద్దూర్ నగర్‌లో ఉన్న షరీన్ నగర్ మిలీనియం బాప్టిస్ట్ చర్చ్‌మరియు అమ్మ' వృద్ధాశ్రమం, లో 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.యుజెఎఫ్ వ్యవస్థాపక సహాయ కార్యదర్శి గిలిగిత్త విజయ్ కుమార్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిలీనియం బాప్టిస్ట్ చర్చ్ సీనియర్ సంఘకాపరి క్రీస్తు రత్న సేవ విభూషణ్ రెవరెండ్ డాక్టర్ కే.జే. విజయ్ కుమార్, అసోసియేట్ సంఘకాపరి హనోక్ దేవసుజైలు మరియు వృద్ధుల చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భారత చైతన్య యువజన నాయకులు కంది వరుణ్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి యు. రాజశేఖర్, సభ్యులు వి. విజయ్ కుమార్ మాట్లాడుతూజర్నలిస్టులు తమ హక్కుల కోసం పోరాడుతూనే, సమాజ పట్ల బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే యుజెఎఫ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిలీనియం బాప్టిస్ట్ చర్చ్ సీనియర్ సంఘ కాపరి కే.జే.విజయకుమార్ మాట్లాడుతూ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉన్న జర్నలిస్టు సోదరులు సమాజము పట్ల ప్రజల పట్ల ఎంతో బాధ్యతగా ఉంటున్నారని యునైటెడ్ జర్నలిస్టు ఫోరం పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తామని సమాజంలో చైతన్యం తీసుకురావాలంటే జర్నలిస్టు తన కలం ద్వారా ఆ చైతన్యాన్ని తీసుకు వస్తారని ఆయన అన్నారు

వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా వృద్ధాశ్రమంలోని పెద్దల చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని నాయకులు తెలిపారు. అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ నగర అధ్యక్షులు పి. నాగేంద్ర, సభ్యులు మల్లికార్జున, బి. ఆజాద్‌తో పాటు పలువురు జర్నలిస్టులు, ఆశ్రమ సిబ్బంది, మిలీనియం బాప్టిస్ట్ చర్చ్ సీనియర్ సంఘ స్త్రీల సమాజం, సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com